# సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023 : పేజీలు 18


## బిజెపికి జనసేన పూర్తి మద్దతు

- ఎల్బీనగర్‌లో సామ రంగారెడ్డిని గెలిపించాలి
- ఇక్కడి గెలుపు ఆంధ్రలో వినిపించాలి
- వనస్థలిపురంలో బిజెపి కార్నర్ మీటింగ్‌లో పవన్ కళ్యాణ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో బిజెపి పార్టీకి జన సేన పూర్తి మద్దతు ఉందని అందుకోసం బిజెపి అభ్యర్దులను గెలిపించుకోవాల్సిన బాధ్యత జన సైనికులపై ఉందని జన సేన అధినేత పవన్ కళ్యాణ్ సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్ధి సామ రంగారెడ్డిని గెలిపించాలని పవన్ జనసైని కుల కు సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలి పురం రైతు బజార్ వద్ద బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌కు జన సేనాని, ఎల్బీనగర్ బిజెపి అభ్యర్ధి సామరంగారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం జన సేన ఇన్ చార్జ్ పొన్నూరు సాయి శిరీష లు ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ

మిగతా 2లో

### నియోజకవర్గాన్ని ఎంతో

# అభివృద్ధి చేశా

### సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్ధి మంత్రి తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: సనత్‌నగర్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా.... మీ సమస్యలను కూడా పరిష్కరించాను... మీ ఓటును తప్పకుండా కారు గుర్తుపై వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అంటూ సనత్ నగర్ అభ్యర్ధి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి అమీర్ పేట డివిజన్‌లోని బిజెఆర్ నగర్ 2 లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రతి ఇంటి వద్ద మహిళలు మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. శ్రీనన్న మా ఓటు మీకే అన్న అంటూ ఓటర్లు మంత్రికి హామీ ఇచ్చారు. అదేవిధంగా శ్రీనికేతన్ అపార్ట్‌మెంట్ వాసులు,లీలా నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశాలలో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించామని చెప్పారు. తన కంటే ముందు ఇక్కడి నుండి గెలిచి ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా

మిగతా 2లో

## విజయం వైపు కదులుతున్న కాంగ్రెస్

### కాంగ్రెస్ అభ్యర్ధి ఎం.అంజన్ కుమార్ యాదవ్



ముషీరాబాద్‌నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఎం.అంజన్ కుమార్ యాదవ్‌అన్ని డివిజన్లలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.పాదయాత్రలతో ఇంటింటి ప్రచారంచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రచారం డివిజన్లలో హుషారుగా సాగుతున్నాయి.సందడి రేపుతున్నాయి.ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు నీరాజనాలు పలుకుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాంగనగర్‌లో చేసిన ప్రచార సభ బంపర్ సక్సెస్ అయ్యింది.

మిగతా 2లో

## బీఆర్‌ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమం

- అందుకే అన్ని వర్గాల మద్దతు పొందగలిగాం : పద్మారావు గౌడ్
- పద్మారావు గౌడ్‌కు మద్దతు తెలిపేందుకు బారులు తీరుతున్న సంఘాలు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; వివిధ కుల సంఘాలు, స్థానిక సంక్షేమ సం ఘాలు సికింద్రా బాద్ బీఆర్‌ఎస్ అభ్యర్ధి, డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ కు మద్దతుగా ముందుకు వస్తున్నాయి. స్వచ్ఛంధంగాఆయా సంఘాల నేతలు సమావేశాలు నిర్వహి స్తూ తమ ఏకగ్రీవ మద్దతు తీర్మానాలను అందిస్తు న్నారు. ఈ క్రమంలోనే శని వారం వివిధ సంఘాల ప్రతిని ధులు

మిగతా 2లో

## ఘనంగా సింగిడి 5వ వార్షికోత్సవం




ముషీరాబాద్/రవీంద్రభారతి, మేజర్‌న్యూస్ : సింగిడిసాంస్కృతిక సంస్థ ,తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖలు సంయుక్తంగా 5వ సింగిడి వార్సికోత్సవాన్ని నిర్వహించాయి. డా.మామిడి హరిక్రిష్ణ తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ జ్యోతిప్రజ్వలన చేసి మాట్లాడుతూ సింగిడి తెలంగాణ జానపదకళారూపాలకు సంప్రదాయ నృత్యవేడుకలకు చిరునామా అన్నారు. స్నేహాంజలి విశాఖపట్నం, నృత్య గురువు ఇందిరాపరాశరం శిష్యుల నృత్యం అలరించాయి. సుచిరిండియా డా.కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ సాహిత్యఅకాడమీ కార్యదర్శి బాలాచారి, అనుముల శ్రీకర్,కిశోర్ యాదవ్ ఇటలీ,లక్ష్మణ్‌రెడ్డి దక్షిణ ఆఫ్రికా, మధుకర్, ఆచార్య త్రిమూర్తుల గౌరీశంకర్(తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్) అతిథులుగా పాల్గొన్నారు .సింగిడి వ్యవస్థాపకుడు విశ్వకర్మ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. .పి.సంజయ్ హాంగ్‌కాంగ్-ఆంధ్రనాట్యం, యవని నాయుడు దక్షిణ ఆఫ్రికా-గీతాలు అలరించాయి. సమ్మోహనపరిచాయి. అస్సాం -కాకోలి మహంత, అస్సాం జానపద నృత్యాలు ప్రతిభావంతంగా సాగాయి గన్ ఫౌండ్రీ బిఆర్ఎస్ నేతల మధ్య మగ్గుమన్న విభేదాలు.. ఒకరికి గాయాలు

## జూబ్లీహిల్స్‌లో మజ్లిస్ జెండా ఎగరేస్తాం

### మాజీ కార్పొరేటర్ షరీఫ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మజ్లిస్ అభ్యర్థి రషీద్ ఫరాజుద్దీన్



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఈ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రషీద్ ఫరాజుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎర్రగడ్డలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన ఎర్రగడ్డ మాజీ కార్పొరేటర్ మహ్మద్ షరీఫ్ సతీమణి ప్రస్తుత కార్పొరేటర్ షాహీన్ బేగం మహ్మద్ షరీఫ్ వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఫరాజుద్దీన్ మాట్లాడుతూ మహ్మద్ షరీఫ్ ప్రజల్లో ఎంతో మంచి పేరున్న నాయకుడని గుర్తుచేశారు. ఆయన మరణం తమ పార్టీకి ఎంతో లోటని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మజ్లిస్ పార్టీ ఎంతో పుంజుకుందని, పార్టీ బలం పెరగడంతోపాటు ప్రజలు కూడా తమ వైపే ఉన్నారని తెలిపారు. పలు సర్వేల ప్రకారం ఈసారి ఎన్నికల్లో తప్పకుండా ఎంఐఎం పార్టీ జూబ్లీహిల్స్‌లో గెలుపు జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జూబ్లీహిల్స్ ఇంచార్జి ఇన్వర్ సాదత్, మాజీ కార్పొరేటర్ జానీమియా, కంటెస్టెడ్ కార్పొరేటర్ సులేమాన్, ఎర్రగడ్డ ఎంఐఎం నాయకులు మఖ్బూల్, షాఖీర్, అమ్జద్ షరీఫ్, ఫిరోజ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తీరాలంటే బిజెపిని గెలిపించాలి

### టి.అమర్‌సింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃలంగర్‌హౌజ్ డివిజన్ ప్రజలు స్థానికంగా ఏదుర్కొంటున్న సమస్యలు తీరాలంటే, బి.జె.పి. పార్టీ గుర్తు అయిన కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపిస్తే,డివిజన్‌లోని సమస్యలను తనవంతు పూర్తిగా పరిష్కరించేందుకు పాటుపడతానని బి.జె.పి. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి టి. అమర్‌సింగ్ అన్నారు. లంగర్‌హౌజ్ డివిజన్‌లోని పలు బస్తీల్లో టి.అమర్‌సింగ్ పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి అభ్యర్థించారు. ఈ ఏన్నికల్లో తనకు ఒకసారి అవకాశం ఇస్తే, నియోజకవర్గం రూపురేఖలను మార్చివేస్తానని ఆయన ఓటర్లను కోరారు.

## బిజెపికి జనసేన పూర్తి మద్దతు

**మొదటి పేజి తరువాయి :**మోడీ అంటే ఇష్టమని, బిజెపికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. బిజెపిని గెలిపించాలని మోడీ చెప్పారు అందుకోసం తెలంగాణలో బిజెపి అభ్యర్ధులను గెలిపించుకోవాలని సూచించారు. బిజెపి కార్యకర్తలతో కలిసి జన సేన కార్యకర్తలు ఎల్బీనగర్‌లో సామ రంగారెడ్డిని గెలిపించాలని సూచించారు. సామ రంగారెడ్డి మాట్లాడుతూ స్తానికుడిని నిరంతరం ప్రజల మధ్య ఉంటాను తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహ్మరెడ్డి, ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, నర్సింహ్మ గుప్త, అరుణసురేందర్‌యాదవ్, పవన్‌కుమార్, బిజెపి నాయకులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, బండారు భాస్కర్, తడకమల్లి విజయ్‌కుమార్, శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అజహరుద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ అజహరుద్దీన్, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని జయంతి నగర్ సొసైటీ నుండి మొహమ్మద్ సుజాద్, మహమ్మద్ పాషా, సయెద్ హమీద్ పాషా, నర్సింహ, హరి, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ పార్టీ తీర్థం వుచ్చుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అజహరుద్దీన్ మాట్లాడుతు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రతి బస్తిలలో ప్రతి సొసైటీ లో ఎన్నో రకాల సమస్యలు ఉన్నాయాని నియోజకవర్గం లోని ప్రజలు ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే తో భయపడి తమ సమస్యలను తెలపడానికి ముందుకు రావడం లేదనీ ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ తమ అనుచరులు తిరుపతి, లియకత్ లతో ముస్లిం లా గ్రేవ్ యార్డ్ ను కాబ్జా చేసారని కాంగ్రెస్ అధికారం లో రాగానే నియోజకవర్గం లోని సమస్యలను వెంటనే పరిష్కారం లభించే విధంగా చర్యలు తీస్కుంటామని ఎమ్మెల్యే మాగంటి రౌడీ రాజ్యం ని అంతం చేస్తాం అని అన్నారు..

## నేడు ఎర్రగడ్డలో బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభ

### -హాజరుకానున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: బీజేపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ జనప్రియ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు సకల జనుల విజయ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు పార్టీ అసెంబ్లీ మీడియా కన్వీనర్ బాలకృష్ణ మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కార్యకర్తలతోపాటు, ప్రజలు, పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఈ ప్రకటన ద్వారా ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతున్నారని, వారితోపాటు పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి కూడా ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైన సభ అయినందున సకల జనులు, ముఖ్యంగా మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేయాలని బాలకృష్ణ మోహన్ కోరారు.

## లాస్యనందితకు మద్దతుగా జన ప్రభంజనం

### బీఆర్ఎస్‌కు వాసవీనగర్ వాసుల సంపూర్ణ మద్దతు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా అన్ని వర్గాల జనం కదం తొక్కుతున్నారు. మేముసైతమంటూ స్వచ్చందంగా ముందుకొచ్చి సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. తాజాగా వార్డు 5 పరిధిలోని ఓల్డ్ వాసవీ నగర్, న్యూ వాసవీనగర్ సెక్టర్ ఎ, న్యూ వాసవీ నగర్ సెక్టర్ బి వాసులంతా లాస్యనందిత వెంటే ఉంటామని ప్రకటించారు. కాచం సూర్యప్రకాశ్ సహకారంతో సతీశ్ గుప్తా ఆధ్వర్యంలో కాలనీవాసులతో లాస్యనందిత సమావేశమయ్యారు. బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని కాలనీవాసులంతా తీర్మానించారు. ఈ ఎన్నికల్లో కారును భారీ మెజార్టీతో గెలిపించుకుని, నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసుకుంటామని స్పష్టం చేశారు.

## విజయం వైపు కదులుతున్న కాంగ్రెస్

**మొదటి పేజి తరువాయి :** దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో జోరు పెరిగింది.కాంగ్రెస్ ప్రచార రథాలు అన్నిడివిజన్లలో ప్రచారహోరుతో అంజన్‌ను గెలిపించాలని కోరుతూ పాటలతో సందడి చేస్తున్నాయి.బస్తీల ప్రజలు ప్రచార యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనడం విశేషం.కాంగ్రెస్ సీనియర్ నేతలు పూర్తిస్థాయి సమయం కెటాయించి ప్రచారంలో సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.ఎంపీగా తాను చేసిన అభివృద్ధి పనులను అంజన్‌కుమార్ యాదవ్ ప్రజల్లోకి ప్రచారంలో భాగంగా తీసుకెళ్తున్నారు.భోలక్‌పూర్‌లో ముస్లీం మైనార్టీల ఆదరణ కాంగ్రెస్ వైపే ఉందని అంజన్ అన్నారు.ముషీరాబాద్‌లో కాంగ్రెస్ విజయం వైపు సాగుతుందన్నారు.. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## బీఆర్ఎస్ ద్వారానే సబ్బండ వర్గాల సంక్షేమం



**మొదటి పేజి తరువాయి :**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో సమావేశయ్యారు. తమ బేషరతు మద్దతును ప్రకటించారు. ర్యాలీ గా తరలివచ్చిన ఎం ఆర్ పీ ఎస్ నేతలు సికింద్రాబాద్ నియోజకవర్గం ఎం ఆర్ పీ ఎస్ సీనియర్ నేత, మాజీ ఇంచార్జ నందారం సీతారాం, సీనియర్ నాయకులు సాయినాద్ ల నేతృఎత్వంలో సితాఫలమండీ నుంచి పెద్ద సంఖ్యలో ఎంఆర్పీ ఎస్, ఎం ఎస్ పీ నేతలు శనివారం సికింద్రాబాద్ లోని పద్మారావు గౌడ్ నివాసానికి ర్యాలీ గా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. నందారం సీతారం ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఆద్వర్యంలో బీ ఆర్ ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. నేతలు ఎం.లత, మహేశ్వర్, సరళ, మేఘన, సిద్దార్ధ, మనోహర్ తదితరలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి పద్మారావు గౌడ్ స్వాగతం పలికి తమ పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో సాయినాద్ తో పాటు బీ ఆర్ ఎస్ యువ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిరంతరం ప్రజల వెంటే నేలుస్తున్నామని అందరి కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. కేవలం ఎన్నికల ముందే వచ్చే పార్టీలు, వ్యక్తుల పట్ల అప్రమత్తగా ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండాగా వ్యవహరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించే పథకాలను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు జరువుతోందని అన్నారు.

## నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశా




**మొదటి పేజి తరువాయి :**ఉన్న మర్రి చెన్నారెడ్డి, ఆయన కుమారుడు 4 సార్లు ఎమ్మెల్యేగా వ్యవహరించి ఉన్నత పదవులను అనుభవించిన మర్రి శశిధర్ రెడ్డిలు కూడా చేయలేని అభివృద్ధి పనులు తాను చేశానని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌ల సహకారంతో సుమారు 1400 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి వివిధ పనులు చేశామని చెప్పారు. బస్తీ, కాలనీ అనే తేడా లేకుండా నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలను ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేశామని, చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తుందని అన్నారు. అభివృద్ధిలో సనత్ నగర్ నియోజకవర్గాన్ని మోడల్ గా తీర్చిదిద్దాలనేది తన లక్ష్యం అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఆయన వివరించారు. 2014 కు ముందు అద్వాన్నంగా ఉన్న రోడ్లను, డ్రైనేజీ వ్యవస్థ ను ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఇవే కాకుండా తాను ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేస్తూ వస్తున్నామని వివరించారు. నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ అవసరమొచ్చినా తాను అండగా నిలబడతున్నానని, ఇక ముందు కూడా ఉంటానని హామీ ఇచ్చారు. తమకు ఎప్పుడూ అండగా నిలిచి మా సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించే గొప్ప నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్ అని, అలాంటి నాయకులు తమకు ఉండటం మా అదృష్టం అని ఆయా కాలనీ, అపార్ట్‌మెంట్ వాసులు తమ సంపూర్ణ మద్దతు ను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు హన్మంతరావు, జనరల్ సెక్రెటరీ సంతోష్, శ్రీనికేతన్ అపార్ట్‌మెంట్ అధ్యక్షులు నీరజ, చందన్, వేణుగోపాల్, లీలా నగర్ ప్రతినిధులు శర్మ, వెంకట రాజాం, అజయ్ అగర్వాల్, సురేందర్ రాజ్ పురోహిత్, ఉత్తమ్ సింగ్, గులాబ్ సింగ్, నాయకులు అశోక్ యాదవ్, నర్సింహ, ప్రవీణ్ రెడ్డి, సురేందర్ సింగ్, లలితా చౌహాన్, ఆనంజీత్ కౌర్, బాసా లక్ష్మీ తదితరులు ఉన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి విస్తృత ప్రచారం

- కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం - సామ రంగారెడ్డిని గెలిపించుకుందాం
- బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బిఎన్‌రెడ్డినగర్‌డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్-1 , టీచర్స్ కాలనీ ఫేస్ -2, సాహెబ్‌నగర్‌లో గడప గడపకు బిజెపి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి, కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఇంటింటికి తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్‌లో బిజెపి ప్రచారానికి అనూహ్య స్పందన వస్తుందని, ప్రజల ఆశీర్వాదంతో ఎల్బీనగర్ లో బిజెపి జెండా ఎగుర వేస్తామన్నారు. ప్రజలంతా డబుల్ ఇంజన్ సర్కార్ కోసం ఎదురుచూస్తున్నారని అందుకోసం బిజెపిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, సామ ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, రఘురాంనేత, శంకరయ్యగౌడ్, విష్ణువర్ధన్‌రావు, ముడుపు సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శరత్‌కుమార్, మదుసూదన్‌రెడ్డి, గునగంటి మమేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, ఫణి, ఉమాశంకర్, కామేష్, సుధీర్, కిషోర్, వెంకటేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో బీజేపీ గెలుపు ఖాయమనే ధీమా వ్యక్తం చేస్తున్న ప్రజలు

## కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో యాదగిరి నగర్ కాలనీ, దుర్గ భవాని నగర్ కాలనీ, రాజి రెడ్డి నగర్ కాలనీ, ఎస్.జి.ఆర్ కాలనీ, నేతాజీ నగర్ ప్రాంతంలో బిజెపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి . గడప గడపకు కమలం గుర్తు పై ఓటు వేసి బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్రలో బిజెపి కి మద్దతుగా కమలం పువ్వు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పో రెడ్డి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ లింగాల దశరథ్ గౌడ్, సుంకరి రమేష్ వి గౌడ్, గూడూరు అవినాష్ రెడ్డి, పాశం శ్రీశైలం, రాంపురం శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సాయి ప్రసాద్, అనిల్, సుమిత్ సింగ్, అంజి, రామంజి, కళ్యాణ్, జి.సాయికుమార్, చీర గణేష్, తాల ప్రమోద్ గౌడ్, కోయిలకొండ సందీప్, కోయిలకొండ సాయి, వినయ్, మహేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, మరియు వివిధ కాలనీ సంక్షేమం సంఘం సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జనసేన విజయసంకల్ప సభను విజయవంతం చేయాలి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లిలోని మెట్రో ట్రక్ పార్కులో నవంబర్ 26(ఆదివారం)న నిర్వహించనున్న బీజేపీ జనసేన విజయ సంకల్ప సభ స్థలాన్ని జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వర్ రావు గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయ సంకల్ప సభకు ముఖ్య అతిధులుగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ , ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభకు ప్రతి ఒక్క కార్యకర్త హాజరై సభను విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, జనసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధా రా రాజలింగం, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విజనరీ లీడర్‌ఐకాన్ అవార్డు అందుకున్న చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్




ఎల్ బి నగర్, మేజర్ న్యూస్; రియల్ ఎస్టేట్ రంగంలో అత్యుత్తమ వెంచర్లతోపాటు, కస్టమర్ల యొక్క మన్ననలు పొందిన రియల్ విజన్ హోమ్స్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ఢిల్లీలో జరిగిన ఆస్రా 5 వ నేషనల్ సమ్మెట్ లో విజనరీ లీడర్‌ఐకాన్ అవార్డు ను తెలంగాణ రేరా చైర్మెన్ ఎన్ సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషంతో పాటు మరింత బాధ్యతను పెంచిందన్నారు. స్థాపించిన అనతి కాలంలోనే ఎంతోమంది కి ఉపాధిని కల్పిస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నందుకు గాను ఈ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి సమాజంలోని పేదలకు అండగా ఉంటే ఎందుకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానన్నారు. వినియోగదారుల ఫోరం అయిన ఆసరా ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ కూడా ఎంతోమంది వినియోగదారుల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి న్యాయం చేశానని తెలిపారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా కేంద్ర కన్స్యూమర్ ఎఫైర్స్ సెక్రెటరీ రోహిత్ కుమార్ సింగ్, అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్నెస్ (ఆసరా) ఫౌండర్, చైర్మన్ హబీబ్ సుల్తాని అలీ , సినీ నటులు అలీ , వివిధ రాష్ట్రాల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహించిన యు.పి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదిత్య యోగినాథ్

**రోడ్డు షోలో యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌కు బ్రహ్మారథం పట్టిన వేలాదిమంది నగరవాసులు**



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం బి.జె.పి. ఏమ్మెల్యే అభ్యర్థిగా ఏన్నికల్లో పోటీ చేస్తున్న ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌కు మద్ధతుగా శనివారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ గోషామహల్ నియోజకవర్గానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రత్యేకంగా యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ధూల్‌పేట్‌లోని ఆకాశ్‌పురిలోని శ్రీహనుమాన్ దేవాలయంనుంచి టి. రాజాసింగ్ ప్రత్యేకంగా సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌జీతోకల్సి ఓపెన్ టాప్ జీప్‌లో వేలాది మంది అభిమానులు,పార్టీ నేతలు,కార్యకర్తలతోకల్సి భారీ రోడ్డు షో ర్యాలీగా బయలుదేరారు. ఈర్యాలీ ధూల్‌పేట్‌నుంచి మంగళ్‌హాట్ ప్రధాన రోడ్డునుంచి పురానాపూల్ గాంధీ బొమ్మ, జుమ్మెరాత్‌బజార్, చుడిబజార్, ముస్లీంజంగ్ చౌరస్తానుంచి బేగంబజార్ ఛత్రీవరకు కొనసాగింది. ఈ సందర్భంగా దారి పొడవున స్థానిక ప్రజలు యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌మీద పూల వర్షం కురిపించి, జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌సైతం అభిమానులకు,స్థానికులకు అభివాదం చేసి,జైశ్రీరామ్ అంటూ పెద్ద ఏత్తున నినాదాలు చేస్తూ వారిలో సరికొత్త జోష్‌ను నింపారు. ఈ రోడ్డు షో ర్యాలీ మార్గం రోడ్డంతో జైశ్రీరామ్ నినాదాలతో మారుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా బేగంబజార్ ఛత్రీ చౌరస్తావద్ద వేలాది మంది భక్తులనుద్దేశించి యు.పి. సి.ఎం. యోగి ఆదిత్యనాథ్‌జీ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడి దేశ ప్రధాని అయిన తర్వాత దేశ,కీర్తి,ప్రతిష్టలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన ఘనత కేవలం ప్రధాని నరేంద్ర మోడికే దక్కుతుందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో రామ మందిర నిర్మాణం గతంలో ఇతర పార్టీ నేతలు అవహేళన చేశారని,నేడు అయోధ్యలో భవ్యమైన శ్రీరామ మందిరంను నిర్మించామని, జనవరి, 22వ తేదిన అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం అవుతుందని, ఈ పూజ కార్యక్రమంలో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్‌కూడ వస్తారని ఆయన చెప్పారు. ఇక్కడి రామ భక్తులుకూడ పెద్ద సంఖ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆయన కోరారు. యు.పి.లో గతంలో గూండాల రాజ్యం కొనసాగేదని,మహిళలకు అక్కడ రక్షణ లేకుండ పోయేదని,యు.పి.లో డబుల్ ఇంజన్ సర్కార్ అధికారంలోకి రావడంతో ఒక్క సారిగా రాష్ట్రంలో శాంతిభద్రతలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చామని ఆయన గుర్తు చేశారు. బి.ఆర్. ఎస్.,కాంగ్రెస్ ,మజ్లీస్ పార్టీలు ఒక్కటేనని, ఈ పార్టీల మాటలు ఏమాత్రం నమ్మవద్దని, నగ రంకు చెందిన ఇద్దరు అనదమ్ములు భరతమాతను,దేశాన్ని ఆవహేళన చేసేవిధంగా మాట్లాడుతారని,వీరికి తగిన గుణపాఠం నేర్పాలన్నారు. రాష్ట్రంలో బి.జె.పి. ప్రభుత్వం అధికారంలోకి వస్తే, నగరాన్ని భాగ్యనగరంగా ప్రకటిస్తామని ఆయన చెప్పారు. గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ ప్రసంగిస్తూ తనకు ప్రాణహాని ఉందని,ఏ సమయంలోనైనా తనకు ఏమైనా జరుగవచ్చని,అయినా తానుమాత్రం ఏమాత్రం భయపడనని,తన కుటుంబం దేశంకోసం ప్రాణత్యాగాలు చేసేందుకు సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. గోషామహల్ ప్రజలు రామభక్తులని,బాబర్‌ను సమర్ధించేవారికి తగిన గుణపాఠం నేర్పుతానని ఆయన హెచ్చరించారు. గోషామహల్ నియోజకవర్గంలో సి.ఎం. కె.సి. ఆర్.,కె.టి.ఆర్.లు వచ్చిన గోషామహల్‌లో తనను ఓడించలేరని ఆయన సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, రాకేష్ జైస్వాల్, గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు వి. పాండు యాదవ్,నితిన్ సందేకర్, లడ్డు యాదవ్‌తోపాటు పలువురు బి.జె.పి. సీనియర్ నేతలు,మహిళా నాయకురాళ్లు,పార్టీ కార్యకర్తలు,అభిమానులు,వివిధ సంస్థల ప్రతినిధులు,హిందూ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**Format C-1**

(for candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

( As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court of WP (Civil) No.536 of 2011 (public interest Foundation and Ors. Vs. Union of India & Anr.)

**Name and Address of Candidate** : Anjan Kumar Yadav Mandadi, S/o of Maisaiah Yadav 20-1-587, Gollakidiki, Hyderabad-500064

**Name of the Political Party** : Indian National Congress

**Name of Election** : Telangana State Legislative Assembly

**Name of the Constituency** : 57 Musheerabad

**I Anjan Kumar Yadav Mandadi,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

| Sl No | Pending Criminal cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of court | Case No and Status of case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed |
| 1 | Not applicable | NA | 341, 353,427,21/76, RW 34 CPA. Wrongful restraint,Obstruction to the duties of police, Traffic Obstruction to the public also for damaging the police patrol vehicle | NIL | NIL |
| 2 | Hon'ble XIV ACMM | CC no 2831/2023 | 143,145,149r/w 149, 120(B), 341,336,427,152,153,353,506IPC and sec3 of PDPP Act. Unlawful assembly, argued and unwantedly pushed, sat in the middle of the road, obstructed free flow of traffic | NIL | NIL |
| 3 | Not applicable | NA | U/s 341, 290,r/w34IPC and 21/76 Hyd CP Act Gathered without permission, giving slogans against BRS party and also obstruct traffic movement | NIL | NIL |
| 4 | Not applicable | NA | U/s 341, 290, r/w 34IPC, Sec 51(b) DM Act 2005and Sec 21/76 of CP Act Rally without permissionduring the oath taking ceremony of Sri A Revanth Reddy, President of TPCC | NIL | NIL |
| 5 | Not applicable | NA | U/s 188, 269 IPC and 51 (b) of DM Act " We want 100 bed Hospital "raising slogans, violating the lockdown orders | NIL | NIL |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of the name of constituency

# అభివృద్ధి మీ కళ్ళముందే .. ఆలోచించి.. ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అన్ని వర్గాల అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం
- 50 మంది బిజెపి కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరికలు
- గడపగడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్







కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధి మీ కళ్ళముందే ఉందని... గడపగడపకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత కేసిఆర్ ప్రభుత్వందేనని కూకట్ పల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన పలు ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు ఉన్న కూకట్ పల్లి ఈ పదేళ్లలో అభివృద్ధి జరిగిన తర్వాత కూకట్ పల్లి కి తేడాను గమనించాలన్నారు. నియోజకవర్గం పట్ల తనకు సామాజిక బాధ్యత ఉందని, కుల మతాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే వారికి, కులాల కుంపట్లు రగిల్చే వారికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూకట్ పల్లి బ్రాండ్ వ్యాల్యూ పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో కేపిహెచ్బి కి చెందిన కళ్యాణి ఆధ్వర్యంలో 50 మంది బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ కౌన్సిలర్ గంధం చంద్రశేఖర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు టిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత తొమ్మిదేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో డివిజన్ లోని అనేక కాలనిలు అభివృద్ధి చెందాయని.. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారితో గెలిపించాలని కోరారు.

# నర్సింగరావుకు ఘన నివాళులు



పద్మశాలి సంఘం ముషీరాబాద్ ఆధ్వర్యంలో అశోక్‌నగర్‌లోని కొండాలక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద సీనియర్ జర్నలిస్టు ఎర్రం నర్సింగరావుకు శ్రద్ధాంజలి ఘటించారు. ముషీరాబాద్‌లోని వివిధ రాజకీయ పార్టీ నేతలు–జయసింహ,వినయ్‌కుమార్,టి. సంజీవ్,పున్నసత్యనారాయణ,సంగిశెట్టి జగదీశ్, బింగినవీన్, ,రాజు,స్వామిలతో పాటు పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొని జర్నలిస్టు నర్సింగరావు వ్యక్తిత్వాన్ని ,ఆయన మానవీయతను వివరించారు. ఘననివాళులు అర్పించారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం

## మాజీ కార్పొరేటర్ పద్మానాయక్



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్లోని భూపేష్ గుప్తా నగర్ కాలనీలో మాజీ వార్డ్ కమిటీ మెంబర్ మొహమ్మద్ సయ్యద్ పాషా ఆధ్వర్యంలో 230 మంది ముస్లిం మైనార్టీ సోదరులు,సోదరీమణులు అలీమ్ భాయ్, మక్సుద్ భాయ్, మహమూద్ భాయ్ ,షబ్బీర్ షాబుద్దీన్, శబ్బు బిజెపి పార్టీ నుంచి , దాదాపు 20 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని హస్తినాపురం మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ టిఆర్ఎస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పథకాలు మరియు అభివృద్ధి చూసి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. చేసిన అభివృద్దే ఎల్బీనగర్లో బీఆర్ఎస్ ని గెలిపించి సుధీర్ రెడ్డిని మళ్లీ ఎమ్మెల్యేగా ఆహ్వానిస్తారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ రఘు మా రెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, ఇబ్రహీం , అబ్బాస్,దర్ భాయ్ ,వెంకటరెడ్డి ,జాబ్రి సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన తెలంగాణ ఎరుకల సంఘం నేతలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎరుకల జాతిని 1976లో ఎస్టీ జాబితాలో చేర్చిన కాంగ్రెస్ పార్టీకి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరుకల కులస్తులు ఓటు వేయాలని తెలంగాణ ప్రదేశ్ యేరుకల సంఘ్ నేతలు పిలుపునిచ్చారు. శనివారం బషీర్బాగ్ లోని దేశోద్ధారక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కెంబసారం కృష్ణ, ప్రధాన కార్యదర్శి కూరాకుల కృష్ణ , సలహాదారులు దైవసరి జైపాల్ ,ఉపాధ్యక్షులు కూతాటి రవి మాట్లాడారు. 1956 లో స్థాపితమైన తెలంగాణ ప్రదేశ్ యేరుకల సంఘ్ చేపట్టిన ఉద్యమాలతో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎరుకల జాతిని ఎస్టీ జాబితాలో చేర్చిందని పేర్కొన్నారు. దీనితో మా కులస్తులు విద్య ఉద్యోగాలలో రాణిస్తూ కొంతమేరకు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగారని తెలిపారు. కాంగ్రెస్ హయాంలోనే ఎరుకల జాతికి న్యాయం జరిగిందని వెల్లడించారు. కానీ కేంద్ర ,రాష్ట్రాలలో తదనంతరం ఏర్పడిన పార్టీలతో తమకు న్యాయం జరగలేదని వాపోయారు .ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో విద్య ,ఉద్యోగ విషయాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. 6 శాతం ఉన్న తమ రిజర్వేషన్లను టిఆర్ఎస్ ప్రభుత్వం 10 శాతానికి పెంచినా ,అమలు కావడం లేదని తెలిపారు. తమను బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఓట్ల కోసమే వాడుకుంటుంది కానీ తమకు న్యాయం చేయటం లేదని తెలిపారు .ఈ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తమ సమస్యలు పరిష్కారం కాలేదని వివరించారు. నగరంలోనే తాము 50 వేల మంది జనాభా ఉన్నా, తమకు జనాభాకు తగిన విధంగా మునిసిపల్ ,కార్పొరేషన్ ,ఎమ్మెల్యే ,ఎమ్మెల్సీలు ఇవ్వడం లేదని ఆక్రోశించారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్లలో ప్రకటించిన గిరిజన డిక్లరేషన్ లో తమ అభివృద్ధికి రూ.500 కోట్లను కేటాయిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే తమ జాతి అభివృద్ధి ,అగ్రకులాల అభివృద్ధిని తలదన్నేలా ఉంటుందని తెలిపారు .కనుక తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఎరుకల జాతి ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ప్రచారం నిర్వహించాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపిస్తే రాబోయే ప్రభుత్వంలో ఎరుకల జాతికి అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో తమకు అగ్ర పీఠవేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ,పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ,మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మోసం చేసే పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దు

- కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం
- వచ్చేది మా ప్రభుత్వమే
- కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి
- బండి లకుమాదేవి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మోసం చేసే పార్టీలకు ఓటు వేసి మోసపోకూడదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ సతీమణి బండి లకుమా దేవి అన్నారు. శనివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ గారి సతీమణి బండి లకుమాదేవి మోతీ నగర్ పలు కాలనీలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బండి లకుమాదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వంమే అన్న ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్నతనం నుండి కష్టపడి పైకి వచ్చిన వ్యక్తుల్లో బండి రమేష్ ఒకరు అని తెలిపారు. ఎప్పుడు ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలోనే ఉండేవాడు అని అన్నారు. బండి రమేష్ కి ఒక్కసారి ఓటు వేసి గెలిపించండి అతని మంచితనం ఏంటో మీకే తెలుస్తుంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకి చాలా ఉపయోగపడేలా ఉన్నాయి అని తెలిపారు. ఈ గ్యారెంటీ పథకాలలో మహిళలకి పెద్దపీట వేశారు అని అన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అని ఈ నెల 30వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఓటు వేసి బండి రమేష్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# కాళ్లకు బలపాలు కట్టుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా

## ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ బీ ఆర్ యస్ సీనియర్ నాయకులు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ మరియు చుట్టుపక్కల పరిసరాల్లో ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి,శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శనివారం జరిగిన పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘుమరెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సహకారం వల్ల ఇట్టి డివిజన్ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా నియోజకవర్గం మొత్తం కాలికి బలపం కట్టుకుని తిరుగుతున్నానని సుధీర్ రెడ్డి గారు తెలిపారు.తాను చేసిన అభివృద్ధి చూసి మరల గెలిపిస్తే చేయబోయే కార్యక్రమాలు గురించి వివరాలతో సహా తెలియచేశారు.ఎప్పుడు నియోజవర్గం చూడని ఎటువంటి ప్రజాహిత పనులు చేయని వారికి ప్రజలు తిరస్కరిస్తారని,ఓటు వేయగూడదని విజ్ఞప్తి చేశారు.అన్ని కాలనీలకు మౌలిక వసతులు ఏర్పరచి కాలనీవాసులకు సుఖమయ జీవితాలకు కావాల్సిన హంగులతో అభివృద్ధి చేశానని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఎల్.బి.నగర్ అతి పెద్ద నియోజకవర్గం కావడంతో ముఖ్యమంత్రి గారితో మాట్లాడి తానిచ్చిన గ్యారంటీలన్నిటిని పూర్తిచేశానని చెప్పారు. నియోజకవర్గ హద్దులు గూడా తెలియని పార్టీ అభ్యర్థులు రాజకీయ పునరావాసం కోసం కాలనీల చుట్టూ చక్కర్లు కొడుతూ ఓటర్లను వారి గెలుపు కోసం ప్రాధేయపడటం నిజంగా హాస్యాస్పదం, దురదృష్టం.అన్ని విధాలా నియోజకవర్గన్నీ అభివృద్ధి చేసిన తనను నియోజకవర్గ ప్రజలే గెలిపించుకుంటారని తెలియచేశారు.అభ్యర్థుల గుణగణాలను గుర్తించి ఓటేయాలని కోరారు.

# బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కూకట్‌పల్లి నియోజకవర్గంను అభివృద్ధి చేసిన కృష్ణారావును మరోసారి ఆశీర్వదించండి
- కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించాలి.. జేఎన్టీయూ విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును భారీ మెజార్టీ తో గెలిపించాలని కూకట్ పల్లి ప్రజలకు తెలంగాణ యూనివర్సిటీల విద్యార్థి సంఘాల జేఎన్టీయూ యూనివర్సిటీ స్టూడెంట్స్, తెలంగాణ యూనివర్సిటీల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్, బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్ పిలుపుని చ్చారు. తెలంగాణ యూనివర్సిటీల ఐక్య కారచరణ కమిటీ ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని భారీ మెజార్టీతో గెలిపించాలని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని మరోసారి బారాస ప్రభుత్వానికి, కెసిఆర్ సర్కార్ కి పట్టం కట్టాలని ఐకాసా రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్, చైతన్య యాదవ్ లు మద్దతుగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐక్య రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ టిఆర్ఎస్ యూత్ విభాగం రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్ లు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలు ప్రాంతీయ భేదం లేకుండా అందరూ కూడా సంతోషంగా ఉన్నారని అన్నారు. కూకట్ పల్లిలో రోడ్లు, ఫ్లై ఓవర్లు, పార్కులు ఇండోర్ స్టేడియం ఎమ్మెల్యే చోరువతో నిర్మించారన్నారు. అదేవిధంగా దాడులకు తెగపడే కాంగ్రెస్ పార్టీని తరిమికొడతామని, మతాల పేరుట యువతను రెచ్చగొట్టి గొడవలకు ప్రేరేపించే బిజెపిని బొంద పెడతామని హెచ్చరించారు. స్థానికుడైన అందుబాటులో ఉండే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుని గెలిపించుకుంటామని ప్రాంతానికి సంబంధం లేనటువంటి కాంగ్రెస్ అభ్యర్థి జనసేన అభ్యర్థి లను ఓటుతో బుద్ధి చెప్తామని అన్నారు. అదేవిధంగా విద్యార్థులుగా యూత్ విభాగంగా రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో ఓటింగ్ శాతం పెంచి ఓటు మీద ప్రజలకు అవగాహన కల్పిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి యూత్ విభాగం అధ్యక్షులు జాన్ మోసెస్, ఉస్మానియా యూనివర్సిటీ డి ఎస్ ఎఫ్ ఇంచార్జ్ శ్యామ్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ టేకుమల్ల ప్రదీప్ కుమార్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మహేష్, జేఎన్టీయూ యూనివర్సిటీ సోను నాయక్, కాకతీయ యూనివర్సిటీ జనగామ అభి, శాతవాహన యూనివర్సిటీ గంగాధర్, వీరితోపాటు మహేష్ హుద్ది, సంతోష్ యాదవ్, శివకుమార్, హరి, అఖిల్ యాదవ్, వెంకట్, జగదీష్, పణి, లడ్డు, సమీర్, సునీల్ వీరితో పాటు 70 మంది యువకులు పాల్గొన్నారు.

## బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరు

### కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మరు అని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్డొ వెంకటేశ్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకపూడి గాంధీ ని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ నాయలులు కాలనీ వాసులతో కలిసి పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, జి.ప్రభాకర్, రాజేష్ చంద్ర, శివరాజ్ గౌడ్, నాగేశ్వరరావు, చంద్రపాల్, సంతోష్, ఉమేష్, షకీల్ మున్నా, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపిన ఉపాధ్యాయులు




ఉప్పల్ మేజర్ న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి ఉపాధ్యాయులు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు శనివారం నాడు
★ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్తూ, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రిన్సిపల్స్ సత్తిరెడ్డి, రాంచందర్ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దు.. కాంగ్రెస్ పార్టీ



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీ, హరిపురి కాలనీ లక్ష్మి నగర్ యాదవ్ నగర్ కాలని నీ లో సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ★ఆరుగ్యారెంటీ కార్డు★ హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..హామీల అమలు లో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. కేసీఆర్ ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దని పిలుపునిచ్చారు.. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తో సాధ్యమవుతుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో ను గెలిపించాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం,అక్బర్, పపీ రెడ్డి కళ్యాణ్ యాదవ్,నాభి, ఇస్మాయిల్,పింటు, సలీం, అలీ, శ్రీశైలం, జాంగిర్, విప్లవ రెడ్డి, నగేష్, నిర్మలా రెడ్డి,రేణుక, స్వరూప, లక్ష్మి, నిర్మలా రెడ్డి, శకుంతల, సోని, సుచరిత చౌదరి, కళ్యాణి దేవి, లక్ష్మి ప్రియా తదితరులు పాల్గొన్నారు.

## యకుత్ పురా గడ్డపై కాషాయం జెండా



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. యకుత్ పురా నియోజకవర్గం బీజెపి అభ్యర్థి వీరేందర్ బాబు యాదవ్ చింతల్ బస్తి, బాలాజీ నగర్, కృష్ణానగర్ కాలనీ, సింగరేణి కాలనీ, ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర చేశారు. గత 20 సంవత్సరాలుగా ఎంఐఎం నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదు 15 నిమిషాలు సమయం ఇస్తే ఏదో చేసేస్తాం అన్న మజిలీస్ ఎమ్మెల్యే 20 సంవత్సరాలు గా చేయలేంది ఇప్పుడు కొత్తగా చేసేది ఏమీ లేదని అన్నారు.ఐఎస్ సదన్ డివిజన్ 3 ఏళ్లలో అయితే ఎలా అభివృద్ధి చెందిందో అదేవిధంగా తనకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా నియోజకవర్గం కూడా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. బిజెపికి ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఓటర్లను అభ్యర్థించారు.

## డిసెంబర్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో... శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 30 గంటలపాటు నాన్ స్టాప్ వరల్డ్ రికార్డ్స్

- 16,17 తేదీలలో తాడేపల్లిగూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలు
- 2 వేల మంది కవులు, కళాకారులతో వైభవంగా ఉత్సవాలు - కన్వీనర్ కొల్లి రమావతి





కర్మన్ ఘాట్, మెజర్ న్యూస్ : ఐ.ఎస్.ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య,సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 16,17 తేదీలలో తాడేపల్లిగూడెంలో ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉ త్సవాలు పేరిట 30 గంటలపాటు నిరవధికంగా భారీ బృహత్తర సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం కన్వీనర్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి తెలిపారు . విజయవాడలో ఆమె మాట్లాడుతూ తెలుగు భాష, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంస్కృతిని ఖండాంతరాలు ప్రతిభింబించేలా ఈ ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయని అన్నారు . శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్, ప్రభుత్వ బోయి భీమన్నజీవన సాఫల్య పురస్కార గ్రహీత, ప్రపంచ తెలుగు సాహిత్య సాంస్కృతిక అకాడమి చైర్మన్ కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో నిరంతర సాహిత్య క్రతువులో భాగంగా సుమారు 2000 మంది కవులు, కళాకారులతో 30 గంటల 30 నిముషాల 30 సెకన్ల పాటు ఈ కార్యక్రమం జరగ నుందని ప్రపంచ తెలుగు కవిసమ్మేళనం, సాహిత్య సదస్సులు, పుస్తకావిష్కరణలు, అవధానం, పద్య కవిసమ్మేళనం, గజల్స్, బాల కవిసమ్మేళనంలతో పాటు సాంప్రదాయ ప్రాచీన కళలు ఉట్టిపడేలా పలు ప్రదర్శనలు, నాటికలు, మిమిక్రీ, మ్యాజిక్, ఏకపాత్రాలు, ట్రాక్ సింగింగ్, డాన్స్, ఒగ్గు కథలు, బుర్ర కథలు, తోలు బొమ్మలాటలు, కూచిపూడి నృత్యాలు, భరతనాట్యం, జానపద నృత్యాలు, భరతనాట్యం, పౌరాణిక పాత్రలు, విభిన్న రకాల కళా ప్రదర్శనలు ఈ వేదికపై జరగనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో ఉ న్న తెలుగు సాహిత్య, సాంస్కృతిక ప్రముఖులందరినీ ఒకే వేదిక పై తీసుకు రానున్నామనిరమావతి తెలిపారు. ఈ కార్యక్రమం 30గంటలపాటు నాన్ స్టాప్ గా జరగుతుందని ఇలా జరగడం పలు వరల్డ్ రికార్డులలో నమోదు కాబడుతుంది అన్నారు. 2021లో తాడేపల్లిగూడెం లో 24 గంటలపాటు ప్రపంచ కవితోత్సవం నిర్వహించి పలు రికార్డులు సాధించామన్నారు. ఏ విధమైన రిజిస్ట్రేసన్ ఫీజు చెల్లించనవసరం లేదని పాల్గొను కవులు కళాకారు లకు ఉచిత భోజన వసతి కలిపించానున్నమన్నారు . పాల్గొన్నవారందరికి జ్ఞాపిక, శాలువా, రికార్డు నమోదు ప్రశంసా పత్రం , పూలదండతో ఘనంగా సత్కరిస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలు సందడి ప్రారంభమయ్యిందని ప్రత్యేక ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేసామని, పాల్గొను కవులు కళాకారులు 95504 85098, 99082 87127, 95531 52939 నెంబర్లను సంప్రదించాలని శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి తెలిపారు.

# వివేకానంద విద్యా పథకంతో ఉన్నత విద్యకు చేయూత

## - బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ - బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ద్వారా తోడ్పాటు





మియాపూర్,మేజర్ న్యూస్ : బ్రాహ్మణుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం విశేష కృషి చేసిందని విప్ ఆరెకపూడి గాంధీ అన్నారు. నిరుపేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్య కోసం వివేకానంద విద్యా పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందించి ఆదుకున్నదన్నారు. శ్రీ వేద వ్యాస సేవా సంస్థ భాగ్యనగర్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు కలగ రాఘవ నేతృత్వంలో బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని మియాపూర్లోని నరేన్ గార్డెన్స్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, గౌరీ నోము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీ దేవి, ప్రణీత్ సంస్థల అధినేత కామరాజు నరేంద్ర, మాజీ కార్పొరేటర్ కాందూరి నరేంద్రాచార్య, ఆనంద్ సూర్య సహా పలువురు ప్రముఖులతో కలిసి విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ధూప దీప నైవేద్యం పథకం ద్వారా జీర్ణ వ్యవస్థలో ఉన్న ఎన్నో దేవాలయాలకు పునరుజ్జీవం లభించిందన్నారు. గోపన్పల్లిలో రూ.500 కోట్ల విలువైన భూమిని బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నిమిత్తం ఇచ్చిందని, సొంత నిధులతో భవనాన్ని సైతం నిర్మించిందని విప్ గాంధీ పేర్కొన్నారు. బ్రాహ్మణులకు తమ ఆధ్యాత్మిక, దైవిక కార్యక్రమాల నిమిత్తం ఆ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బ్రాహ్మణులందరి ఆశీర్వాదం తమ ప్రభుత్వానికి విశేషంగా ఉన్నట్లు తెలిపారు. కార్తీక సమారాధన ద్వారా బ్రాహ్మణ కుటుంబాలన్ని ఒక వేదికపైకి చేరి ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించుకోవటం ఆనంద దాయకమన్నారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ కుటుంబాలకు తాను అన్ని విధాలా అండదండగా నిలుస్తానని విప్ గాంధీ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మూర్తి, సోమయాజులు, శివ, సురేష్ జోషి , వేద వ్యాస సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కమల వికాసం తథ్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణలో నియంత పాలన సాగుతోందని, సీఎం కేసీఆర్ పాలనపై ప్రజలు విసుగుచెందారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బీజేపీ అధికారంలోకి రావడంతోనే సాధ్యమవుతుందని బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని డిపి కాలనీ, జనప్రియ, నాయక్ నగర్, మోడీ బిల్డర్స్, అపురూప కాలనీ, రామ్ రెడ్డి నగర్ బస్తీలలో కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. బీజేపీ ప్రచారానికి పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతు తెలిపారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలకగా, యువకులు భారీ క్రేన్ సహాయంతో గజమాల సమర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో కమల వికాసం తథ్యమని, బీజేపీ ఓట్లను చీల్చేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ లు డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కేసీఆర్ చెప్పినవాళ్లకే కాంగ్రెస్ టికెట్లు ఇచ్చారని అన్నారు. పేదలకు ఇండ్లు రావాలన్న, నిరుద్యోగులకు న్యాయం జరగాలన్న బీజేపీ రావాల్సిందేనని అన్నారు. జనావాసాల మధ్య ఉన్న పరిశ్రమలను వేరే చోటకు తరలించి, కాలుష్య సమస్యకి పరిష్కారం చూపుతామన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణకు అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధి కావాలంటే బీజేపీ గెలవాలని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే పుట్టిన ప్రతి ఆడ బిడ్డపై 2 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి పదిలక్షల రూపాయల ఆరోగ్య భీమా కల్పిస్తామని తెలిపారు. యూపిఎస్సి తరహాలో ఉద్యోగ నియామకాలు చేపడతామని, మహిళలకు పది లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. ఈనెల 30 తేదీన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కంది శ్రీరాములు, విగ్నేష్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, బొబ్బ ప్రసాద్, గుబ్బల రమణ, దిలీప్, జనసేన నాయకులు సతీష్, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# పద్మారావు గౌడ్‌కు మద్దతు తెలిపేందుకు బారులు తీరుతున్న సంఘాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి నియోజకవర్గం ఎంఆర్‌పీఎస్ సీనియర్ నేత, మాజీ ఇంచార్జ్ నందారం సీతారాం, సీనియర్ నాయకులు సాయినాథ్‌ల నేతృత్వంలో సీతాఫలమండి నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలు శనివారం సికింద్రాబాద్‌లోని పద్మారావు గౌడ్ నివాసానికి ర్యాలీగా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. నందారం సీతారం ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. నేతలు ఎం. లత, మహేశ్వర్, సర ళ, మేఘన, సిద్దార్ధ, మనోహర్ తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వారికి పద్మారావు గౌడ్ స్వాగతం పలికి తమ పార్టీలో చేర్చుకున్నారు. కార్యక్రమంలో సాయినాథ్తో పాటు బీఆర్ఎస్ నేత రామేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిరంతరం ప్రజల వెంటే నిలుస్తున్నామని అందరి కష్ట సుఖాల్లో భాగస్వామ్యం అవుతున్నామని తెలిపారు. కేవలం ఎన్నికల ముందే వచ్చే పార్టీలు, వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజా సంక్షేమమే తన ఏకైక ఎజెండాగా వ్యవహరిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగించే పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు జరుపుతోందని అన్నారు.

# మాగంటికి జైన సమాజ్ కమిటీ మద్దతు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ క్యాంపు కార్యాలయం లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లోని జైన సమాజ్ కమిటీ సభ్యులు మాగంటి గోపీనాథ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. జైన సమాజ్ కమిటీ సభ్యులు అందరు ఏకధాటిగా మద్దతు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మోతీలాల్ జైన్, నోరతన్మల్ జైన్, అశోక్ కుమార్ జైన్ , అనిల్ జైన్, గౌతమ్ చంద్ జైన్, అజిత్ జైన్, మనీష్ జైన్, ప్రవీణ్ జైన్,అశోక్ కుమార్ జైన్,అజయ్ జైన్,గజేందర్ జైన్,సజ్జన్ రాజ్ జైన్,సత్యం, రామకృష్ణ, బోరబండ డివిజన్ మైనారిటీ సీనియర్ నాయకుడు సోహైల్, రహమత్ నగర్ డివిజన్ నాయకులు నజీర్, బషీర్ తధితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గారు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరంగా చెప్తూ, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, ప్రిన్సిపల్స్ సత్తిరెడ్డి, రాంచందర్ మరియు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీకి సిక్కు సంఘం మద్దతు

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్.వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం లో సమావేశం

## ముఖ్య అతిధులుగా హాజరైన మహ్మద్ అసద్, ఆనమ్ మీర్జా



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ కి రోజురోజుకు మద్దతు పెరుగుతుంది. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్.వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం లో జూబ్లీహిల్స్ లొ వివిధ సంఘాలు కాంగ్రెస్ కి అండగా నిలుస్తున్నారు. రహ్మత్ నగర్ శ్రీ గురు రాందాస్ జీ మహరాజ్ గురుద్వారా సభ్యులు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్.వి.నవీన్ యాదవ్ ఆద్వర్యం లో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలికారు. ఈ సందర్భంగా యూసుఫ్ గూడా మహమూద్ ఫంక్షన్ హాల్లో జరిగిన సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిధులుగా మహ్మద్ అసద్, ఆనమ్ మీర్జా హాజరై మాట్లాడారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్.వి.నవీన్ యాదవ్, మహ్మద్ అసద్, ఆనమ్ మీర్జా, సిక్కు సంఘం సభ్యులు కరణ్ సింగ్, జస్వంత్ సింగ్, అమర్దీప్ సింగ్, గురుదీప్ సింగ్, అజ్జు సింగ్, సర్దార్ జగ్జోయిత్ సింగ్లతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ గురు రాందాస్ జీ మహరాజ్ గురుద్వారా మహమూద్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతును తెలియజేసారు.

# 'ముషీరాబాద్ బీఆర్ఎస్ అడ్డా' : ముఠా సరోజాగోపాల్



ముషీరాబాద్‌లో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి స్వర్ణయుగాన్ని తలపిస్తుందని ముషీరాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ,ఎమ్మెల్యే ముఠాగోపాల్ సతీమణి ముఠాసరోజాగోపాల్ అన్నారు. నియోజకవర్గంలో ముఠాసరోజాగోపాల్ అలుపె రుగక ఇంటింటిప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్ విజయానికిప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని ఆమె ప్రజలను కోరుతున్నారు.కరపత్రాలను పంచుతూ ముమ్మర ప్రచారం చేస్తున్నారు ముఠాసరోజాగోపాల్. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# 36 సామాజిక భవనాలు నిర్మించిన ఘనతనాదే : ఎన్‌విఎస్‌ఎస్



ఉప్పల్ మేజర్ న్యూస్ : ప్రజల కోసం పని చేస్తా...ప్రగతి కోసం పని చేస్తా. పేద ప్రజలకు అండగా వుంటా. కార్మికులకు ఉండగా వుంటా. కార్మికుల జీవితాలతో వెలుగులు నింపడానికి కృాషి చేస్తా. వారికి కనీస వేతనాలు అమలు జరిగేలా చూస్తా. ఉద్యోగ భద్రత కోసం ప్రయత్నం చేస్తా...అని ఉప్పల్ బిజేపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృాఎద్ధి చేసే సత్తా నాకే వుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తెస్తా...ఉప్పల్ లో నూతన డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయిస్తా...అందు కోసం అవసరమైన రూ. 1000 కోట్లు తెస్తా..ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఈసారి 27 వేల ఇండ్లు తెస్తా. పేదలకు ఇస్తా...ఆగిపోయిన అభివృాఎద్ధి మళ్ళీ చిగురింపజేస్తా...ఉప్పల్ నియోజకవర్గం లో ఎక్కడికి వెళ్ళినా మురుగు నీరు కనిపిస్తోంది. కొత్త డ్రెయినేజీ వ్యవస్థ రావాలి. ఆశీర్వదించి గెలిపించండి. ఉప్పల్ లో ఆగిపోయిన అభివృాఎద్ధి మీ కళ్లముందుకు తీసుకొస్తా. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు 36 సామాజిక భవనాలు తెచ్చిన విషయాన్ని గుర్తు చేశారు, తనకు ఓటు వేస్తే ఉప్పల్ ను సుందరంగా తీర్చిదిద్దుతా. అవకాశ వాదలు, పదవుల కోసం రాజకీయాలు చేసే వారిని నమ్మకండి. నిత్యం మీ సేవలో వుండే మీ ప్రభాకర్ ను గెలిపించండి. రేపటి ఉప్పల్ భవిష్యత్తు మీ ఓటుతో మార్చండి. అని ఉప్పల్ బిజేపి అభ్యర్థి ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రజలను కోరారు. శనివారం ప్రభాకర్ రామంతవూర్ డివిజన్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి టెంపుల్ లో ప్రత్యేక వూజలు చేసి పాదయాత్ర ప్రారంభించారు శ్రీనివాసవురం ఈస్ట్ శ్రీనివాసవురం వివేక్ నగర్ మధురానగర్ లో పాదయాత్ర చేశారు. అనంతరం నాచారం డివిజన్ పరిధిలో పాదయాత్ర చేశారు. రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్రనగర్, అన్నపూర్ణ కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, వీర సావర్కర్ నగర్, బాబానగర్ పలు కాలానీలలో ప్రచారం చేశారు.

# తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

**-రాష్ట్రాన్ని దోచుకోవడమే బిఆర్ఎస్ పని**

**-తొమ్మిదేళ్లలో అభివృద్ధి చేసిందేమీ లేదు**

**-బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న కుటుంబం ఏదైనా ఉందంటే అది కల్వకుంట్ల కుటుంబం మాత్రమే అని శేరిలింగంపల్లి నియోజక వర్గం భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ తులసీవనం గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ నిర్వహించిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ వారు పలు సమస్యలు దృా ఎష్టికి తీసుకురాగా గెలిచిన వెంటనే పరిష్కరించి తీరుతామని హామీ ఇచ్చారు. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కమలం వువ్వు గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీ గెలిపించాలని కోరారు. వివేకానంద నగర్.. శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రిలయన్స్ ఎమ్ సి.ఆర్ ఆర్కేడ్



కమ్యూనిటీ అసోసియేషన్ వారు నిర్వహించిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోసియేషన్ వారు పలు సమస్యలు దృావెష్టికి తీసుకురాగా గెలిచిన వెంటనే పరిష్కరించి తీరుతామని హామీ ఇచ్చారు. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అదేవిధంగా ఈసారి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వస్తుందని అన్నారు.

# కేసీఆర్ ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దు : కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే వురం డివిజన్ వాసవి కాలనీ, హరివురి కాలనీ, లక్ష్మి నగర్, యాదవ్ నగర్ కాలని నీ లో సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు తమలపాకుల హర్షలత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి తో కలిసి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు.. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..హామీల అమలు లో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని.. కేసీఆర్ ఇచ్చే మోసపూరిత హామీలను నమ్మవద్దని పిలునిచ్చారు.. అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తో సాధ్యమవుతుందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో ను గెలిపించాలని పిలువునిచ్చారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్ఞానేశ్వర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్,పగడాల శ్రీశైలం,అక్బర్, పపీ రెడ్డి కళ్యాణ్ యాదవ్,నాభి,ఇస్మాయిల్,పింటు, సలీం, అలీ, శ్రీశైలం, జాంగిర్, విప్లవ రెడ్డి, నగేష్, నిర్మలా రెడ్డి,రేణుక, స్వరూప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయి

**-ముచ్చట మూడోసారి -ఎమ్మెల్యే గాంధీ హ్యాట్రిక్ విజయం సాధిస్తారు**

**-ఎన్నికల ప్రచారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం అన్నారు. శనివారం వివేకానంద నగర్, కూకట్ పల్లి డివిజన్లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎండి ఇబ్రహీం తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రతి పేదవానికి కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారందరినీ ఆదుకున్నారని అన్నారు. అదేవిధంగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే మళ్లీ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీనీ లక్ష్య మెజారిటీతో గెలిపించుకోవాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేయాలని కోరారు.



# ఖైరతాబాద్ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం



ఖైరతాబా ద్ మేజర్ న్యూస్ :ఖైరతాబాద్ నియోజకవర్గంలోని గురుబ్రహ్మ నగర్, అంబేద్కర్ నగర్, బి జె ఆర్ నగర్, ఫిలింనగర్ (జూబ్లీహిల్స్ డివిజన్) లో స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని గతంలో గెలిచిన దానం నాగేందర్ చింతల రామచంద్రరెడ్డి ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఏమి చేయలేదని వచ్చిన సొమ్ములు మొత్తము వాళ్ళ ఖాతాలో వేసుకొని ప్రజలకు కష్టాలు చూపించారని ఈసారి కాంగ్రెస్ పార్టీ తరవున నన్ను గెలిపిస్తే ఇప్పుడు నేను కార్పొరేటర్ గా అందరికీ అందుబాటులో ఉండి ప్రజలకు కావాల్సిన పనులు చేస్తున్న నన్ను ఈసారి ఎమ్మెల్యే గెలిపిస్తే ఇంకా బాగా చేస్తానని, తన తండ్రి పిజెఆర్ గారి లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు చేస్తామని) యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కల్పిస్తామని 500/- రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని, విజయ రెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి

## బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం



ఉప్పల్ మేజర్ న్యూస్ : హబ్సిగూడ డివిజన్ ఎస్వీఎం గ్రాండ్ హోటల్లో హబ్సిగూడ డివిజన్ ముఖ్య కార్యకర్తల మోటివేషనల్ కార్యక్రమం సరిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి , పసుల ప్రభాకర్ రెడ్డి,సోమిరెడ్డి,లక్ష్మీనారాయణ, దినేష్, సంజయ్ జైన్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికలు ఇంకా ఐదు రోజుల్లో ఉండడంతో కార్యకర్తలు మరి ముఖ్యంగా బూత్ కమిటీ కార్యకర్తలు విస్తృాఎతస్థాయిలో తమ యొక్క ప్రచార శైలిని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుండి ఏ విధంగా అభివృాఎద్ధి పథంలో ముందుకు నడుస్తుందో ప్రతి ఒక్క ఓటరుకు పేరుపేరునా సంక్షేమ పథకాలను తీసుకెళ్లి వారికి వివరించి వారి యొక్క ఓటును బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తువైవు మళ్ళించే విధంగా సైనికుల పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మరి ముఖ్యంగా 400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్య లక్ష్మి 3000 రూపాయలు, కేసీఆర్ బీమా 5 లక్షలు,తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం లాంటి పథకాలను విస్తృాఎతంగా ఇంటింటికి తిరిగి మన కెసిఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ వారికి వివరిస్తూ రాబోయే నవంబర్ 30 వ తారీఖున ప్రతి ఒక్క ఓటరు తన యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరిస్తూ మన అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి కార్యవర్గ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చిన వెంటనే హమాలీ కూలీల సమస్యలు పరిష్కారం

## మూసాపేట్ డివిజన్‌లో హమాలీ సంఘము సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే హమాలి కూలీల సమస్యలు పరిష్కరిస్తానని కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్ కు హమాలీ కూలీలు ఘన స్వాగతం పలికారు. ప్రచారం లోభాగంగా విచ్చేసిన తన అభ్యర్థి బండి రమేష్ ను వారు అక్కున చేర్చుకుని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు గత పదేళ్లుగా వారి ప్రాంతాల్లో పేరుకు పోయిన సమస్యలను వివరించారు అందుకు సానుకూలంగా స్పందించారు. అతి త్వరలో అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం మీ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఒకపక్క కేంద్రం , రాష్ట్రం గత పదేళ్లుగా అధికారాన్ని అనుభవిస్తున్న బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసి వారి వ్యక్తి గత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిరని అన్నారు. హమాలీ కూలీలు అన్ని విధాలా నష్టపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. కూకట్ పల్లి ప్రాంత హమాలీలకు కనీస వసతులకు కూడా నోచుకోకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించలి అన్నారు. పీజేర్ ఇచ్చిన హామీలను, నేను తప్పకుండ నెరవేరుస్తాను అని మీకు హామీ ఇస్తున్నాను అని తెలిపారు. మీరు అందరూ హస్తం మన నేస్తం అని చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీ అధ్యక్షులు నర్సింహా, శంకర్, రాజు, సచిన్, ర్దేశ్మ, మేసయ్య, రాఘువేందర్, సంతోష్ హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని, ప్రజల ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృాఏద్ధికి ప్రతీకగా నిలిపిన ఎమ్మెల్యే కేపీ వివేకానందను భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ.వివేకానందకు మద్దతుగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 14 వ డివిజన్ వెంకట సాయి హోమ్స్ లో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరి, స్థానిక కాలనీ వాసులతో కలిసి గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 30వ నవంబర్ పోలింగ్ తేదీ రోజు 3వ వరుస సంఖ్య లోని కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ప్రజలను కోరారు.

# వేసిన రోడ్లపై రోడ్డు వేస్తు కమిషన్లకు కక్కుర్తి పడుతున్న ఎంఐఎం

- వారం రోజుల్లో ఇంటికే
- అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే
- ఓల్డ్‌మలక్‌పేట్ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్

హైదరాబాద్ మేజర్ న్యూస్ ::వేసిన రోడ్లను తవ్వి వాటిపై రోడ్డు వేస్తూ ప్రజాధనానన్ని కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే ఎంఐఎం పార్టీ అభివ'ద్ధా అంటూ మలక్పేట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్ ఆరోపించారు. ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఓల్‌డమలక్పేట్ డివిజన్లోని వాటర్ ట్యాంక్, సద్దాం హోటల్, నూర్ మజీద్, బారగల్లీ, వాహెద్నగర్, న్యూ వాహెద్నగర్, జియ ఉల్ హగ్ మస్జీద్ ప్రాంతాలలో పాదయాత్ర నిర్వహించారు. కాలనీలు, బస్తీలలోని ప్రజల వద్దకు వెళ్లి మీ బిడ్డగా వస్తున్నాని, మీ విలువైన ఓటను కాంగ్రెస్ పార్టీకి వేసి ఆశ్వీరిందించాలని కోరారు.ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడ చూసిన రోడ్లను అనవసరంగా తవ్వతూ, తిరిగి దానిపై కొత్తగా రోడ్డువేసినట్లు నాసిరకం పనులు చేస్తూ ఇదే అభివ'ద్ధి అంటూ ఎంఐఎం పార్టి చెప్పకుంటుందని ఆరోపించారు. కమిషన్లకు అలవాటు పడి ప్రజాధనాన్ని దోచేస్తున్నారని ఆరోపించారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆశయాలకు తగ్గట్టగా ప్రజాపాలన అందించేందుకు ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, ప్రతి కాలనీ, బస్తీలలో అభివద్ధి చేసి చూపిస్తమాన్నరు. ఎంఐఎం పార్టీకి ఓటమి భయం పట్టుకుందని మరో వారం



రోజ్లో మూటు ముల్లె సర్దుకొని పోతుందంటూ జోస్యం చెప్పారు. నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందిస్తూ మలక్పేట నియోజకవర్గాన్ని ఆదర్శవంతగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్, నాయకులు రాజశేఖర్, బాబుశ్రీను, రాధిక , ఆకుల రాజేష్, సిపిఐ నాయకులు మన్నన్ తదితరులు పాల్గోన్నారు.



కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని మూసాపేట లోని పంచశీల స్కూల్ లో శనివారం విద్యార్థులకు రక్త హీనత పరీక్షలు నిర్వహించారు. భారత వికాస్ పరిషత్ కూకట్ పల్లి శాఖ, మూసా పేట పిహెచ్ సి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులు అందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, నువ్వుల లడ్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులు, పాఠశాల చైర్మన్ పంచశీల శ్రీనివాస్, పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిని.. 9వేల కోట్లతో అభివృద్ధి చేశా

## మరోసారి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ




మాదాపూర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన కేవలం పదేండ్లలోనే రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, విశేష అభివృాఏద్ధితో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృాఏ శ్రీ నగర్ కాలనీ వాసులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 9 వేల కోట్లతో ఎంతో అభివృాఏద్ధి చేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉన్నదన్నారు. ఈ అభివృాఏద్ధిని ముందుకు కొనసాగించుకునేందుకు మూడోసారి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని, ఇంతకు మించిన అభివృాఏద్ధిని చూపుతానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం ప్రతి గడపను అందాయని, తద్వారా ప్రజలలో ఎంతో సంతోషం, సంతృాఏప్తి నెలకొన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# వాజూబ్లీహిల్స్ బీజేపీలోకి 40 మంది మహిళలు

## బీజేపీ కండువా కప్పి, ఇంటింటికి బొట్టు కార్యక్రమంలోకి ఆహ్వానించిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సతీమణి లంకల హరిత రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సతీమణి లంకల హరిత రెడ్డి ఆధ్వర్యంలో శాస్త్రి నగర్, హేమవతి నగర్ లో మహిళలు 40 మంది బీజేపీ లో జాయిన్ అయ్యారు వారితో పాటు హరిత రెడ్డి ఇంటింటికి బొట్టు కార్యక్రమం లొంపాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో లో హరిత రెడ్డి కి మద్దతుగా చాలామంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శక్తి కేంద్రం ఇంచార్జిలు దుర్గరాజు , శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నగర మహిళా ఉపాధ్యక్షురాలు సుర సునీత ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎస్ఎల్ దీపక్ ముదిరాజ్, వై రాములు, విట్టల్, గణేష్, సాయి యాదవ్, చిన్న యాదవ్, రైకం సాయి, రవికుమార్, శ్రీకాంత్ నేత, రాజేష్ గౌడ్, రీనారాయి, అరుణ, సుమన్ అగర్వాల్, పాయల్ అగర్వాల్, అనురాధ, వై శైలజ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు .రం కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే కేపీ వివేకానంద గెలుపును కాంక్షిస్తూ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పిలుపు మేరకు 12వ డివిజన్ పరిధిలో ఆయా కాలనీలలో విస్తృాఏతంగా బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, యువకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 'పూసరాజు గెలుపు సకల జనులకు అండ'-చామర్తి వాణీశ్వరశాస్త్రి

ముషీరాబాద్,మేజర్న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పూసరాజు గెలుపు సకల జనులకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వ పాఠశాల రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు చామర్తి వాణీశ్వరశాస్త్రి అన్నారు.మాదిగ రిజర్వేషన్, బీసీ నే ముఖ్యమంత్రిని చేస్తామన్న హామీ,ముషీరాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే లక్ష్మణ్ ఉన్నప్పుడు చేసిన అభివృద్ధే అభివృద్ధి అని తరువాత వచ్చిన నేతలు ముషీరాబాద్‌ను నిర్లక్ష్యం చేసారని గాంధీనగర్‌లో బీజేపీ పాదయాత్రలో చామర్తి పాల్గొన్నారు. పూసరాజు గెలుపు ఖామయన్నారు



# బీఆర్ఎస్‌తోనే కంటోన్మెంట్ అభివద్ధి: మంత్రి తలసాని



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; గులాబీ పార్టీతోనే కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇంఛార్జ్, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత విజయం లాంఛనమేనని ధీమా వ్యక్తం చేశారు. గులాబీకి భారీ మెజార్టీ పక్కాయేనని.. అయినా గులాబీశ్రేణులు అలసత్వం లేకుండా మరింత క్రుషి చేయాలని సూచించారు. విపక్షాల మాయమాటలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదన్నారు. ప్రజలందరి దీవెనలతో గెలిచేది తామేనని.. పనులు చేసేది కూడా తామేనని వెల్లడించారు. ఈ మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ ఎన్నికలపై మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కీలక సమావేశం జరిగింది. ఎన్నికల్లో అనురించాల్సిన వ్యూహంపై పార్టీ ముఖ్యనాయకులకు మంత్రి తలసాని కీలక సూచనలు చేశారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో తెలంగాణకు ఒరిగిందేమీ లేదని మంత్రి తలసాని మండిపడ్డారు. తెలంగాణను అన్నిరంగాల్లోనూ అగ్రగామిగా నిలబెట్టిన ఘనత సీఎం కేసీఆర్ దేనని గుర్తు

**-లాస్యనందితకు భారీ మెజార్టీ పక్కా: మంత్రి తలసాని**

**-గెలిచేది మేమే, పనులు చేసేది మేమే: మంత్రి తలసాని**

**-విపక్షాల మాయమాటలను ప్రజలు నమ్మడం లేదు: మంత్రి తలసాని**

చేశారు. కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న చొరవతో కంటోన్మెంట్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సాయన్న కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లాస్యనందితను సొంతబిడ్డగా భావించి, మద్దతు పలకాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ ల మాయమాటలను ప్రజలెవ్వరూ నమ్మడం లేదని... ఎన్నికల్లో విజయఢంకా మోగించేది బీఆర్ఎస్సేనని మంత్రి తలసాని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా పలు దళిత సంఘాల నేతలు... మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. టీఎమ్మార్పీఎస్ తో పాటు మాల సంఘాల జేపీసీ నేతలు... తలసానిని కలిసి, మద్దతు ప్రకటించారు. గులాబీ పార్టీ వెన్నంటి ఉంటామని దళిత సంఘాల నేతలు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల బీఆర్ఎస్ కే తమ ఓటు అంటూ నినదించారు. ఈ కీలక భేటీలో సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాస్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్, కట్టెల శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప హరి, సీనియర్ నాయకులు ఆకుల హరి, టీఎన్ శ్రీనివాస్, నర్సింహ్మా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత ప్రచారం

## -ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి, మాజీ ఎమ్మెల్యే విష్ణు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని శ్రీనగర్ కాలనీ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ శనివారం విస్తృత ప్రచారం నిర్వహించింది. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. డివిజన్‌లోని బాటా షోరూమ్ అమీర్‌పేట్ రోడ్డు నుండి వడ్డెర బస్తీ ఎల్లారెడ్డిగూడ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచారం సాగింది. ఈ సందర్భంగా వారు బీఆర్ఎస్ ప్రభుత్వం పనితీరు, డివిజన్‌లో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ పాదయాత్ర, ప్రచార రథంపై నుండి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అప్పుఖాన్, సోమాజీగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్, ప్రధాన కార్యదర్శి మధు యాదవ్, నాయకులు రజాక్, మారుతి, చిన్న, బాబు, మోహన్, జగన్, సోనీ ఫయాజ్, సంతోష్‌గౌడ్, నాగరాజ్, నర్సింగ్, జేసింగ్, కె.చిన్నా, శ్రీరాములు, లక్ష్మినారాయణ, శివ, సత్నా ఆరిఫ్, నజీర్, రవి, షహబుద్దీన్, పాపన్న, బిక్షపతి, అవినాష్‌గౌడ్, సలీం, కమల్, విజయ్, హరి, శివ, ప్రవీణ్, నాగమణి, భార్గవి, శిరీష, లక్ష్మీకవి, బేగం, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కుపై అవగాహన రన్...




సోమాజిగూడా/మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు సద్వినియోగం చేసుకొవాలంటూ...హైదరాబాద్ ఎర్రమంజిల్లోని రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలనరీ ఆర్ట్ అండ్ మేనేజ్మెంట్ ఓటు అవగాహన రన్ నిర్వహించింది. ఇందులో పెద్ద ఎత్తున విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని బంజారాహిల్స్ తదితర ప్రాంతాల్లో యువతకు, విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హోటల్ మేనేజ్మెంట్ ఉపాధ్యాయులు తెలిపారు. ఓటు అనేది మన జీవితాలను మార్చే ఆయుధమని... ఎన్నికల్లో అందరూ ఓటు వేయాలని విద్యార్థులు కోరారు. కులం, మతం, వర్గం చూడ కుండా యువతకు, నిరుద్యోగులకు, ప్రజలకు మంచి చేసే నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. అందరు ఓటు ప్రాధాన్యతను గుర్తించాలని...ఈనెల 30 తేదీ జరిగే ఎన్నికల్లో మేము ఓటు వేస్తున్నాం...మీరు మీ ఓటు వినియోగించుకోవాలని కోరారు. ప్లకార్డుల ను ప్రదర్శిస్తూ ఓటు యొక్క ప్రాధాన్యత ను వారు సామాన్య ప్రజలకు అవగాహన కల్పించారు.

## జమాలికుంట-రాఘవ కాలనీల్లో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ శనివారం గోల్కొండ టోలిచౌకిలోని ఆజాన్ ఇంటర్నేషనల్ స్కూల్,జమాలికుంట,ఖులీకుతుబ్ షానగర్, రాఘవ కాలనీ, గ్రామర్ కాలనీ తదితర బస్తీల్లో పార్టీ కార్పొరేటర్లు, నేతలతోకల్సి పాదయాత్రచేసి, ఇంటింటికి వెళ్ళి ఓటర్లనుకల్సి వచ్చే ఏన్నికల్లో పతంగ్ గుర్తుకే ఓటువేసిన తనను మూడోసారి గెలిపించి,హ్యాట్రిక్ రికార్డును సాధించేందుకు స్థానికులు సహకరించాలని ఆయన కోరారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి చైర్మన్ డాక్టర్ పి రామ్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ ;18 ఏళ్లు నిండి ఉండి ,ఓటు హక్కును నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఓటు వేయాలని కొత్తపేటలోని శివాని మహిళా కళాశాల చైర్మన్ డాక్టర్ పి రామ్ రెడ్డి అన్నారు. శనివారము ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, దేశ, రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఓటు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మారుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ, కరస్పాండెంట్ వేదిరే సుదర్శన్ రెడ్డి, ప్రిన్సిపల్ అనిత ,సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగడానికి ప్రోత్సాహం అవసరం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ది క్రీక్ ప్లానేట్ స్కూల్ ఆర్బిట్ క్యాంపస్ ఆవరణలో వార్షికోత్సవ వేడుకలు సంబరాలు అంబరాన్నంటాయి. చిన్నారుల ఆటపాటలు నాటకాలు ప్రేక్షకులని ఎంతగానో అలరించాయి కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులు, ప్రముఖులు సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించిన విధానం వారి మనస్సులో చెరగని ముద్రవేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ధరణిలో ఉద్భవించిన నీరు ఎంతో అవసరం. ఆ నీరు మానవునికి అందకపోతే ఎంత కష్టమో తెలియజేసే నృాఎత్య ప్రదర్శన అందరిని అలరించింది. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది చక్కని నేపథ్యంతో సాగిన స్పూర్తి దాయక అంశాలను విద్యార్థులు చాలా చక్కగా ప్రదర్శించానని ప్రతి ఒక్కరు కార్యక్రమం అలరించింది అని విచ్చేసిన తల్లిదండ్రులు, ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన డా బి. లక్ష్మీకాంతం విద్యార్థుల గురించి మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలాల గురించి వ్యక్తిగతంగా భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగడానికి ఎంతో ప్రోత్సాహం అవసరం అని తల్లిదండ్రులని, ఉపాధ్యాయులని కోరారు ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ బొల్లినేని శీనయ్య వైస్ చైర్మన్ టి. పాడురంగాచారి, ఫౌండర్, మేనేజింగ్ డైరెక్టర్ ఈడుపుగంటి నరేంద్ర ప్రసాదు విద్యా సంస్థల అకాడమిక్ హెడ్ డా.ఒ జయశ్రీ నాయర్, పాఠశాల ప్రధానోపాధ్యారాలు విధ్యామురళి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'కారును గుర్తుంచుకోండి - ముఠా గోపాల్‌ను గెలిపించండి'




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ ప్రజలు కారును గుర్తుంచుకుని నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్‌ను గెలిపించాలని వడ్డెరసంఘం నేతలు కోరారు. ఆ సంఘం ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఠా మాట్లా ఉతూ బ్యాలెట్ పేపర్‌లో 5వ నెంబర్ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు కేసీఆర్ భరోసా అని ఆయన అన్నారు. సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ బీమా,రైతుబంధు సాయం, రూ.400కే గ్యాస్ సిలిండర్, ఆసరాపెన్షన్లు,నిరుద్యోగులకు ప్రతియేడు జాబ్ క్యాలెండర్, లక్ష్మ డబుల్ బెడ్‌రూమ్‌లు,అన్నపూర్ణపథకం,అగ్రవ ర్ణపేదలకు రెసిడె న్షియల్ స్కూళ్ళు,దివ్యాంగుల పెన్షన్లు, కేసీఆర్ ఆరోగ్యరక్ష తదితరపథకాలు బంగారుతెలంగాణ సాధన దిశగా మరింత ముందడుగు అని ముఠాగోపాల్ పేర్కొన్నారు. ముషీరాబాద్‌లో గెలిచేది బీఆర్ఎస్ 'పార్టీనే అని ముఠాగోపాల్ ధీమా వ్యక్తం చేసారు. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్

# దోపిడీ లేని వ్యవస్థ కోసం సామాన్యులకు పట్టం కట్టండి

- బడుగుల బిడ్డను - బహుజన వాదిని
- నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా గెలిపించండి
- పాదాచారుల చెప్పులు కుడుతు ఓట్లడిగిన డాక్టర్. వసంత రాయలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:సమాజ హితం కోరుతు గత కొన్ని సంత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో ఉన్న తాను బడుగుల బిడ్డనని, బహుజన వాదినైన తనను ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో తన కుట్టు మిషన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్ధి డా. వీర బోగ వసంత రాయలు విజ్ఞప్తి చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా, మహాత్మాజ్యోతి బా పూలే సేవా కార్యక్రమాల స్పూర్తితో సమాజ హితం కోరుతు పేదల బస్తీల్లో నామ మాత్రపు ఫీజులతో నాణ్యమైన వైద్యం అందించి కరోనా కష్ట కాలంలో ఉచితంగా మందులు, మాస్కులు, సానిటైజర్లు అందజేయడంతో పాటు ఉచిత వైద్య సేవలు అందించిన ఈ బడుగు బలహీనవర్గాల సేవకుడికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్ధి డా. వీర బోగ వసంత రాయలు ఎల్బీనగర్ కూడలిలో పాదాచారు చెప్పుల కుడుతు తన కుట్టు మిషన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల కష్టాలు, నష్టాలు తెలిసిన వాడిని, సామాజిక సేవకుడిని తనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే సామాన్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్పోరేట్ సంస్థానాధీషులకు ఓటేసి పాలితులుగా ఉండొద్దని, పెట్టుబడి దారీ విధానాన్ని బలపరిచే బడా వ్యాపారులను నమ్మొద్దని ఆయన సూచించారు. దోపిడీ లేని వ్యవస్థ కోసం సామాన్యులను చట్ట సభలకు పంపాలని ఆయన కోరారు. మత సామరస్యం కోసం మతోన్మాదులను ఓడించాలన్నారు. పేదల రక్తం తాగే పెత్తందారులను, బడుగులను బానిసలుగా చూసే నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని డా. వసంత వివరించారు. సమ సమాజ స్థాపన కోసం చట్ట సభల్లో సామాన్యులు అడుగు పెట్లాని తద్వారా మంచి సమాజ నిర్మాణం జరగాలని ఆ దిశగా ఎల్బీనగర్ ఓటర్లు తీర్పు చెప్పాలని ఆయన కోరారు.

## గురుబ్రహ్మ నగర్, అంబేద్కర్ నగర్, బిజెఆర్ నగర్, ఫిలింనగర్‌లో విజయ రెడ్డి ప్రచారం

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ గురుబ్రహ్మ నగర్, అంబేద్కర్ నగర్, బి జె ఆర్ నగర్, ఫిలింనగర్ లో స్థానిక ఓటర్లను కలిసి తనకు ఓటు వేసి ఖైరతాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిపించాలని ఖైరతాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయ రెడ్డి పేర్కొన్నారు. తన తండ్రి పిజెఆర్ లాగా అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని సంక్షేమ పథకాలు అమలు అయ్యేలా చూస్తానని విజయ రెడ్డి తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు చేస్తామని, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కల్పిస్తామని, 500/- రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని తెలిపారు. పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని,విజయ రెడ్డి గుర్తు



చేశారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలోని మాజీ కార్పొరేటర్లు , పలు డివిజన్ల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి పట్టంకట్టాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం 30వ డివిజన్ పరిధిలో బెవర్లీ పాల్మ్స, స్ప్రింగ్ విల్లేలో భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ మీన సునీల్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పలువురు సీనియర్స్, యువకులు, మహిళలు అసోసియేషన్ సభ్యులు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే

వారికి పార్టీ కండువాలు కప్పి శుభాకాంక్షలు తెలువుతూ సంతోషంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో సాధించిన ప్రగతిని తెలియజేసారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరిచిన సంక్షేమాభివృద్ధి పథకాలు, వివిధ కార్యక్రమాలు వంటివి వివరించారు. ఎల్లవుడూ అందుబాటులో ఉండే ఎమ్మెల్యే కేపీ వివేకానంద నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, కార్పొరేషన్ అభివృద్ధి ఎమ్మెల్యే కేపీ వివేకానందతోనే సాధ్యమవుతుందన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కేపీ వివేకానందను గెలిపించుకోవాలని, వారి గెలువునకు మనమందరం కృషి చేయాలని తెలియజేసారు. ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ అమూల్య మైన ఓటును కారు గుర్తుపై వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈమేరకు స్థానిక ప్రజలు ఏకగ్రీవంగా తమ మద్దతు ఎమ్మెల్యే కేపీ వివేకానందకే ఉంటుందని, భారీ మెజారిటీతో ఎమ్మెల్యేని గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సభ్యులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధ్యక్షులు, ప్రగతి నగర్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీతాఫల్‌మండి డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ పాదయాత్ర

సీతాఫలమండి, మేజర్ న్యూస్: శనివారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన ఆదం సంతోష్ కుమార్ సీతాఫలమండి డివిజన్లో ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర చిలకలగూడా గాంధీ విగ్రహం నుంచి మొదలై భవాని నగర్, అన్న నగర్, కింది బస్తీ, మహిళా గడ్డ, సీతాఫలమండి మీదుగా జరిగింది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ అభ్యర్థి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ చేపట్టే సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ తనను అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండల్, పవన్, అబిషేక్, కరీముద్దీన్, రవిశంకర్, ధర్మేందర్, వాయిదుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## 'బీఆర్ఎస్‌కు 75స్థానాలు పక్కా'-తెలంగాణ నాగేశ్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్‌: తెలంగాణ నాగేశ ఉద్యమంలో కూడా క్రియాశీలకంగా పాల్గొన్నారు. తెలంగాణ అభిమానిగా విచిత్రవేషధారణతో వినూత్న ప్రచారం నిరంతరం కొనసాగిస్తున్నాడు తెలంగాణనాగేశ్. ఖైరతాబాద్‌కు చెందిన నాగేశ అన్ని నియోజకవర్గాల్లోనూ తనదైన వినూత్నప్రచారం చేయడం జరుగుతుంది. రాష్ట్రంలో బీఆర్ఎస్ 75ఎమ్మెల్యేసీట్లు గెలవడం పక్కా -అని తెలంగాణ నాగేశ్ పేర్కొన్నారు. ముసీరాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ గె లుస్తున్నాడని, విజయం ఖాయమన్నారు. ఈసారి ఈ విజయంతో ముఠాగోపాల్‌కు మంత్రివదవి వరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేసారు.
-ముషీరాబాద్ ,మేజర్‌న్యూస్

## ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా టూన్ ఫెస్ట్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో తొలిసారిగా నిర్వహించిన టూన్ ఫెస్టో యువకులు ఉత్సహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్టూన్లు, సంగీతం, వినోదాల ప్రపంచంలోకి అడుగుపెట్టారు. శనివారం నిర్వహించిన ఈ ఫెస్ట్ లో నేపథ్య గాయని, వాయిస్ ఆర్టిస్ట్ గీతా మాధురి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. పదాల కళ ద్వారా తమను తాము వ్యక్తీకరించడానికి విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాకుండా, కార్టూన్ క్యాప్షన్ రైటింగ్ పోటీ పాల్గొనేవారి తెలివి, హాస్యాన్ని పరీక్షించారు. క్లే మోడలింగ్, కామిక్ రీల్స్ ఫ్యాషన్ షో కూడా ఈవెంట్ యొక్క ఫీచర్లుగా ఉంటాయి. విద్యార్థులు కార్టూన్-మేకింగ్, మ్యాగజైన్ కవర్ కాంటెస్టతో డిజిటల్ రంగాల సరిహద్దులను కూడా ముందుకు తెచ్చారు. స్టాండ్-అప్ కామెడీ, రాక్ బ్యాండ్ ప్రదర్శన నృత్య పోటీలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

### కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



చందానగర్,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తమ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. శనివారం చందానగర్ డివిజన్ లోని పి.జె.ఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లిలో ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ గెలువును అడ్డుకోలేరని .. దానికి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ కి వస్తున్న ఆధారణే నిదర్శనం అని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు తోడు దొంగలని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని జగదీశ్వర్ గౌడ్ పిలువునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో పలువురు ఇతర పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శేరిలింగంపల్లి లో పార్కుల అభివృద్ధి కి ప్రత్యేక దృష్టి సారించి,ప్రణాళికలు రూపొందించనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ శ్రేణులు,కార్యకర్తలు ఉన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గౌలిదొడ్డిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ అవగాహన కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మౌలానా ఆజాద్ ఉర్దూ నేషనల్ యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు ఏ .నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమానికి కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రజిత అధ్యక్షత వహించారు. అనంతరం ఆచార్య ఏ.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, స్వాతంత్రం అనంతరం భారత రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగ ముసాయిదాను తయారు చేయడానికి ఏడుగురు సభ్యులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ ప్రపంచ దేశాల్లోని అనేక రాజ్యాంగాల్ని అధ్యయనం చేసి, మనకు రాజ్యాంగాన్ని తయారు చేయడం జరిగింది. దీనికి రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. 395ఆర్టికల్స్, 22విభాగాలు, 8షెడ్యూల్స్ తో మొదలైన రాజ్యాంగం ఆ రోజుల్లో తయారు చేయడానికి అయిన ఖర్చు 64 లక్షల రూపాయలు అని అన్నారు. నేడు అది 105 సవరణల అనంతరము 448 ఆర్టికల్స్, 25 విభాగాలు, 12షెడ్యూల్స్ తో ప్రస్తుతం నడుస్తున్నది. వీరు సమర్పించిన రాజ్యాంగాన్ని 1949 నవంబర్ 26న తేదీన ఆమోదించడం జరిగింది. 1950 జనవరి 26 నుండి మన రాజ్యాంగం అమలులోనికి వచ్చింది. 2015 వ సంవత్సరానికి పూర్వం జాతీయ న్యాయ దినోత్సవం – సంవిధాన దినోత్సవం అని కూడా పిలిచేవారు. రాజ్యాంగంలోని పీఠికలో ప్రాథమిక హక్కులు ఆదేశిక సూత్రాలు ప్రాథమిక బాధ్యతలు, ప్రజలకు కవచాలు అయితే, మిగిలిన విభాగాలు రాజ్యాంగాన్ని తీర్చిదిద్దడానికి కావలసిన మార్గాలు. మన రాజ్యాంగంలో జీవించే హక్కు, స్వేచ్ఛ, చట్టం, అందరికీ సమానంగా రక్షణ కల్పించే హక్కు, దోపిడీకి వ్యతిరేకంగా రక్షణ, ఇష్టం వచ్చిన మతం స్వీకరించే హక్కు, అల్ప సంఖ్యాక వర్గాల రక్షణ, వంటి హక్కులు పొందటానికి, అవసరమైతే దేశ అత్యున్నత న్యాయస్థానలకు వెళ్లే , ప్రత్యేక హక్కును పొందుపరిచారు. చట్టాన్ని చేసేటప్పుడు ఏ విషయాలు దృష్టిలో పెట్టుకోవాలన్నది ఆదేశిక సూత్రాల్లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.వి రమణ, భారతి , ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణుప్రసాద్, జనార్ధన్, అమ్మయ్య చౌదరి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## కమలం పువ్వుకు ఓటేసి రవికుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలో కమలం జెండా ఎగరడం ఖాయమని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ పరిధిలోని నల్లగండ్ల లోని ఆదిత్యా ఈడెన్ పార్క్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ,నల్లగండ్ల హుడా కాలనీ అపార్ట్మెంట్స్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.శేరిలింగంపల్లి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే రవికుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని,ప్రజల అభివృఎద్ధి , భవిష్యత్తు కోసం మంచి పాలనను అందించే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్యా ఈడెన్ పార్క్ కమ్యూనిటీ మెంబెర్స్,నల్లగండ్ల హుడా కాలనీ వాసులు, స్థానిక నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్ జోరు ప్రచారంతో హోరెత్తుతున్న హిమాయత్ నగర్ బస్తీలు



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : దానం నాగేందర్ ను అత్యధిక మెజారిటీతో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ కార్పొరేటర్ గద్దం మహాలక్ష్మి రామన్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. శనివారం సాయంత్రం దత్త నగర్ లో మహిళా కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కారును నమ్ముకుంటే సంక్షేమం పరుగులు పెడుతుందని, మహిళలకు అన్నగా బతుకమ్మ చీరలను పంచిన విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. గ్యాస్ ధరలను తగ్గించి 400కే సిలిండర్ అందజేసే అవకాశాన్ని కెసిఆర్ కల్పిస్తున్నాడని మహిళలకు తెలిపారు. ఈ సందర్భంగా బస్తీల్లోని మహిళలు తమ ఓటు కారు గుర్తుకు వేసి దానం నాగేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు .పలువురు మహిళలు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించి బిఆర్ఎస్ పార్టీపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. సంక్షేమం ,అభివృఎద్ధి జోడెడ్లుగా సాగుతున్న టిఆర్ఎస్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని పలువురు మహిళలు పేర్కొన్నారు. డివిజన్ నుంచి దానం నాగేందర్ కు అత్యధిక మెజారిటీని ఇచ్చి, మన డివిజన్ సత్తా చాటుదామని మహిళా ఓటర్లకు కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. దానం గెలుపుని ఎవరు ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ కార్యకర్తలు ,మహిళలు, అభిమానులు ,శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాప్రా, మేజర్‌న్యూస్ ; ఉప్పల్ నియోజకవర్గం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ క్రైస్ట్ గాస్పల్ బాప్టిస్ట్ చర్చ్ లో ఏర్పాటు చేసిన క్రైస్తవ సహోదరుల సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ అన్ని మతాలకు సమ గౌరవం కల్పిస్తూ, ప్రతి సంవత్సరం క్రిస్మస్ పర్వదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తూ క్రిస్మస్ కానుక రూపంలో రాష్ట్రమంతట కూడా క్రైస్తవ సహోదరులకు బట్టలు పంపిణీ చేయడం జరుగుతుందనీ, అన్ని మతాలకు సమాన గౌరవం కల్పిస్తూ పెద్ద ఎత్తున అధికారికంగా ఈ యొక్క పండుగలను నిర్వహించడం దేశంలో ఒక తెలంగాణ రాష్ట్రం మరియు మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మాత్రమే సాధ్యమని అన్నారు. ఉప్పల్ భగాయత్లో రెండు ఎకరాల్లో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవన్ నిర్మిస్తున్నారని, తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో చర్చిల నిర్మాణానికి కఠిన నిబంధనలు ఉండేవని గుర్తు చేశారు. కమ్యూనిటీకి సంబందించిన సమస్యలేమైనా ఉంటే తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృఎద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఆదరించి, ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నన్ను మీరంతా ఆశీర్వదిస్తారని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవీ యాదవ్, పన్నాల దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్, గంధం నాగేశ్వర రావు మరియు ఉప్పల్ నియోజవర్గం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిమోతి, సెక్రటరీ ప్రభాకర్, ట్రెజరర్ సమూయేలు రంగారావు, ఫెలోషిప్ ఛైర్మన్ గోన పిలువు, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ మరియు వివిధ చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సహోదరులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అభివృద్ధి

### మార్పు కావాలంటే .. కాంగ్రెస్ రావాలి

### కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే అభివృఎద్ధి జరుగుతుందని , కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని శేరిగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం వివేకానంద నగర్, కూకట్ పల్లి డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్ నాయకులు సంగి విజయమ్మ, మల్లేష్, రాము, దశరథ్ కాంగ్రెస్ పార్టీకే ఆకర్షితులై వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



# అంబర్‌పేటలో కాంగ్రెస్‌కు బీసీలు దూరం

### రెడ్డి సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి

### డా.రోహిణ్ రెడ్డి తీరుపై స్థానిక సీనియర్ నేతల అసంతృప్తి

అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయానీయంగా మారింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును ఒడిసి పట్టడంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.రోహిణ్ రెడ్డి విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో 2లక్షల 70వేల మంది ఓటర్లు ఉండగా..అందులో లక్షా 50వేలకు పైగా బీసీలు ఉన్నారు. కాగా.. బీసీ ఓటర్లు రోజురోజుకి కాంగ్రెస్ పార్టీకి దూరమవుతున్నారు. నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు బీసీ ఓటర్ల పై దృష్టి సారించి, వారిని ఆకర్షించడానికి అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ రెండు పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలోని వివిధ బీసీ కుల సంఘాల నాయకులతో విస్తృతంగా సమావేశమైతూ ఆయా కులాల ఓటర్లను మచ్చిక చేసుకున్నందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి ఇక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థి రోహిన్ రెడ్డి మాత్రం బిసి ఓటర్ల పట్ల చిన్నచూపు చూస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కేవలం తన సామాజిక వర్గానికి చెందిన రెడ్డి ఓటర్లు, మైనార్టీ ఓటర్ల పై ఆయన దృఎష్టి సారించి ఆ ఓట్లను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. తన సామాజిక వర్గం ఓటర్లు, మైనార్టీలో ఉన్న ప్రాంతాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం చేస్తూ, బీసీలు నివసించే ప్రాంతాల వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా ఈ నియోజకవర్గంలో 65 శాతం మంది బీసీ ఓటర్లు ఉన్నారు. ప్రతిసారి ఎన్నికల్లో బిసి ఓటర్లే ఇక్కడ అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్ణయిస్తారు. ప్రధానంగా గౌడ, ముదిరాజ్, పద్మశాలి, యాదవ, గంగపుత్ర, మున్నూరు కావు తదితర కులాలకు చెందిన ఓటర్ల మద్దతు ఉన్న పార్టీయే ఇక్కడి నుండి విజయం సాధిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన గౌడ సామాజిక వర్గానికి చెందిన నూతి శ్రీకాంత్ గౌడ్ కు ఇక్కడి నుండి టికెట్ దక్కకపోవడం ఆ సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. గెలుపు ఓటములను శాసించే బిసి ఓటర్ల పై కాంగ్రెస్ అభ్యర్థి దృఎష్టి సారించకపోవడం పట్ల ఆ పార్టీవర్గాలలో తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అయితే బీసీ కులాలపట్ల కాంగ్రెస్ అభ్యర్థికి నిర్లక్ష్య వైఖరి ఆ పార్టీలోని బీసీ నేతలు తీవ్ర ఆవేదనకు గురిచేస్తుంది. కాంగ్రెస్ పార్టీ బీసీ నేతకు ఇక్కడి నుండి అవకాశం కల్పిస్తుందని ఆశించిన సదరు నేతలకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ ఇవ్వడం సైతం నచ్చడం లేదు. ఈ పరిణామాలతో నియోజకవర్గంలోని బీసీ ఓటర్లు, కాంగ్రెస్ పార్టీలోని బీసీ నాయకులు పార్టీకి దూరమవుతున్నారు

# బిఆర్ఎస్‌కు ఐఎంఏ మద్దతు

- ఐఎంఏ అసోసియేషన్ కలిసి మద్దతుకు విజ్ఞప్తి చేసిన కూకట్‌పల్లి అభ్యర్థి మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీ
- సానుకూలంగా స్పందించిన ఐఎంఏ కూకట్‌పల్లి విభాగం





కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు ఐఎంఏ బ్రాంచ్ ను విజ్ఞప్తి చేశారు. భగవాన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత పి ఎస్ ఆర్ కే భగవాన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లిలోని వడ్డేపల్లి ఎంక్లేవ్ లోగల క్లబ్ హౌస్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్ పల్లి విభాగం డాక్టర్లు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం అభ్యర్థి మాధవరం కృష్ణారావు శేర్లింగంపల్లి నియోజకవర్గం అభ్యర్థి ఆరికపూడి గాంధీలు సమావేశానికి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్ పల్లి విభాగం అధ్యక్షులు డాక్టర్ గుంటి మధుసూదన్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి డాక్టర్లు చేస్తున్న కృషిలో భాగంగా తమ అసోసియేషన్ కు ప్రభుత్వ ధరకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన భారత రాష్ట్ర సమితి రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని రకాల మేలు జరుగుతుందన్నారు. అందుకే తాము భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు మాధవరం కృష్ణారావు అరికెపూడి గాంధీ లకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. సీనియర్ డాక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధికి అనుగుణంగా తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్ పల్లి విభాగానికి స్థలం ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా డాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరికపూడి గాంధీలు మాట్లాడుతూ తమకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్ పల్లి విభాగం మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి హాజరైన టిఆర్ఎస్ అభ్యర్థులు మాధవరం కృష్ణారావు అరికెపూడి గాంధీ లకు మద్దతు తెలిపినందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కూకట్ పల్లి విభాగానికి పీ ఎస్ ఆర్ కే భగవాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ రామ్, డాక్టర్ రంగారావు, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ చంద్రశేఖర రావు, డాక్టర్ సురేష్, డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,బీజేపీలను గెలిపిస్తే పరిస్థితి మొదటికే వస్తుంది

- మరో అవకాశం ఇవ్వండి.. ఇంకా అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనే అతి పెద్ద నియోజకవర్గంగానే కాకుండా ఐటీ రంగంలో దేశంలోనే 40శాతం ఉద్యోగాల కల్పనలో ప్రపంచ గుర్తింపు పొందిన శేరిలింగంపల్లి ఇదే సంప్రదాయాన్ని కొనసాగించాలంటే.. అధిక మెజార్టీతో గెలవాల్సింది కారేనని విప్, నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు.శనివారం చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ అసోసియేషన్ సభ్యులతో గాంధీ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రెండుసార్లు అవకాశం కల్పిస్తే 60 ఏళ్లలో జరగని అభివృద్ధి చేసి చూపామని అరెకపూడి గాంధీ అన్నారు.మళ్లీ కాంగ్రెస్ను గెలిపిస్తే పరిస్థితి మొదటికి వస్తుందన్నారు.ఏ ఇతర పార్టీకి ఇంతటి వురోగతిని చూపించే కనీస ప్రణాళిక కూడా లేదని, వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు.ఏండ్ల తరబడి పాలించిన గత ప్రభుత్వాల హయాంలో శేరిలింగంపల్లి పూర్తిగా కుంటుపడిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన కేవలం పదేండ్లలోనే రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని, విశేష అభివృద్ధితో రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. రూ. 9 వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేశామని, ఇంకా చేయాల్సింది చాలా ఉన్నదన్నారు. ఈ అభివృద్ధిని ముందుకు కొనసాగించుకునేందుకు మూడోసారి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని, ఇంతకు మించిన అభివృద్ధిని చూపుతానని స్పష్టం



చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సైతం ప్రతి గడపను అందాయని, తద్వారా ప్రజలలో ఎంతో సంతోషం, సంతృప్తి నెలకొన్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలి : కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త ముందుకెళ్లాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ ఖుషి కాలనీ సాయిబాబా నగర్ సూరారం పరిధిలో జరిగిన ఐఎన్టీయూసీ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయని, కాంగ్రెస్కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ, రమేష్ చింతల్, హరివర్ధన్ రెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డి, కుంజ శ్రీనివాస్, నవీన్ రెడ్డి, తానం శ్రీదర్ రెడ్డి, యాదిరెడ్డి, వీరేష్ గుప్తా, శ్రీధర్ రెడ్డి, జేమ్స్, కృష్ణమూర్తి, ఐలయ్యతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మాలల జేఏసీ సపోర్ట్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; తెలంగాణ మాలల జేఏసీ బీఆర్ఎస్ కు సంపూర్ణ మద్దతు పలికింది. ఈ మేరకు తెలంగాణ మాలల జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ రావుల అంజయ్య ఆధ్వర్యంలో నేతలు.. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ నేతలతో సమావేశమై కారు వెంటే ఉంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం దళితులకు అన్నిరకాలుగా అండగా ఉంటోందని రావుల అంజయ్య తెలిపారు. దళితబంధు లాంటి మంచి పథకాలు తీసుకొచ్చి న్యాయం చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం క్రుషి చేస్తున్న కేసీఆర్ సర్కారుకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో తెలంగాణ మాలల జేఏసీ చీఫ్ కోఆర్డినేటర్ రావుల అంజయ్య , హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఉత్తం సుమన్ , అల్వాల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వీ జీవకన్, అల్వాల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎం ఆర్ కరంచంద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

## ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



అంబర్‌పేట, మేజర్‌న్యూస్ః అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి వీధి వీధినా ప్రజలు ఘనస్వాగతం పలుకుతున్నారని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం కాలేరు వెంకటేష్ , గొల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కాద్రిబాగ్ లో విస్తృతంగా నిర్వహించిన ఎన్నికల ప్రచార పాదయాత్రకు స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ వర్గాల వారి నుండి విశేష స్పందన లభించింది. కాలేరు , సీఎం కేసీఆర్ నాయకత్వంలో సకలజనులకు అందిస్తున్న సంక్షేమం, కాద్రిబాగ్ లో చేసిన పనులను వివరించి, రానున్న కాలంలో మరింతగా అభివృద్ధిని అందిస్తామని హామీ ఇవ్వగా, స్థానిక ప్రజలు చాలా సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ను, అంబర్ పేటలో కాలేరును గెలిపించడమే తమ లక్ష్యం అని, కాద్రిబాగ్ కాలేరు అడ్డాగా మారిపోయిందని ప్రజలు తెలియచేశారు. బీఆర్ఎస్‌లో పలువురి చేరిక శనివారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సమక్షంలో పలువురు ప్రముఖులు బీఆర్ఎస్ లో చేరగా ఆయన కండువా కప్పి వారిని పార్టీ లోకి ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తట్ట కరుణాకర్, యూత్ కాంగ్రెస్ సిటీ జనరల్ సెక్రెటరీ ఎం సతీష్ , విశ్వకర్మ సంఘం అంబర్ పేట శాఖ సలహాదారులు శ్రీ శ్రీరామ్ దాస్ సంజీవాచారి తదితరులు నేడు బీఆర్ఎస్ లో చేరిన వారిలో ఉన్నారు.

# కాప్రా డివిజన్‌లో ఎంపీఆర్ ఇంటింటి ప్రచారం



కాప్రా డివిజన్ లోని భాస్కర్ రావు నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి. స్థానిక కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తో కలిసి కాలనీలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి... కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ సేవకుడిని గెలిపియ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారి సాక్షిగా నిజమే చెబుతున్నా

● ప్రభుత్వ భూముల పాలిట గద్దలు బీఆర్ఎస్ పెద్దలు ● సిరీస్ భూముల స్వాహాలో కేటీఆర్ భాగస్వామ్యం ● నిబద్ధత రాజకీయాలు నావి..నీచపు రాజకీయాలు సుధీర్‌రెడ్డివి దొంగలు- కబ్జాకోర్లకు మళ్లీ అధికారం అప్పజెప్తే మన బతుకులు అంధకారమే ● నా ఆరోపణలు అవాస్తవాలను నిరూపిస్తే వెంటనే రాజకీయ సన్యాసం చేస్తా ● ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :పేదల ఇండ్ల కోసం లేని ప్రభుత్వ స్థలాలు మంత్రి కేటీర్, ఎమ్మెల్యే సుధీర్రెడ్డి కలసి స్వాహా చేయడానికి మాత్రం అప్పనంగా దొరుకుతాయా అని ఎల్బీనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి ప్రశ్నించారు. శనివారం సామ రంగారెడ్డి ఎల్బీనగర్లోని మాల్ మైసమ్మ ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ మెయిన్ సెంటర్లో ఉన్న వేల కోట్ల రూపాయల 36 ఎకరాల సిరీస్ భూమిని మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్రెడ్డి కలసి స్వాహా చేశారని ఆరోపించారు. పేదలకు 60 గజాల స్థలం ఇవ్వడానికి, డబుల్ బెడ్రూంలకు ప్రభుత్వ భూములు లేవని చెప్పే పెద్దలకు తాము స్వాహా చేయడానికి మాత్రం ప్రభుత్వ భూములు దొరుకుతాయా అని ఆయన ప్రశ్నించారు. సిరీస్ భూమిని స్వాహా చేసి వాసవి కంపెనీకి కట్టబెట్టిన ఘనత మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే సుధీర్రెడ్డిలదన్నారు. ప్రభుత్వ భూములను కొల్లగొట్టడానికి ఏజెంట్గా వ్యవహరిస్తున్నందు వల్లనే కేటీఆర్ ఎమ్మెల్యే సుధీర్రెడ్డిపై ఎక్కడ లేని ప్రేమ ఒలకబోస్తున్నాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్ మాటి మాటికి ఎల్బీనగర్కు రావడానికి ఇదే ప్రధాన కారణమన్నారు. ఎమ్మెల్యే సుధీర్రెడ్డి గెలిచిన తర్వాత అధికార పార్టీలో చేరింది ప్రజల అభివృద్ధి కోసం కాదని, ప్రభుత్వ భూముల స్వాహా కోసమేననడాకి సిరీస్ భూముల స్వాహానే ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మంత్రి కేటీఆర్ అండదండలతోనే సుధీర్రెడ్డి అరాచకాలకు పాల్పడుతున్నాడన్నారు. ఓ వైపు ఎమ్మెల్యే సుధీర్రెడ్డి, అతని అనుచరులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుండగా, మరోవైపు సుధీర్రెడ్డి అత్తమామలకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.18 లక్షలు, సుధీర్రెడ్డి ఆఫీస్లో పనిచేసే సిబ్బందికి డబుల్ బెడ్ రూంలు ఇస్తూ నియోజకవర్గ ప్రజల నోట్లో మట్టి కొడుతున్నాడని మండిపడ్డారు. తనను 420 అంటున్న సుధీర్రెడ్డి అసలెన 420, చీటర్ అని సామ రంగారెడ్డి మండిపడ్డారు. గెలిచిన తర్వాత పార్టీ మారిన సుధీర్రెడ్డి నియోజకవర్గ ప్రజలను చీటింగ్ చేశాడన్నారు. 2018లో తనకు కేటాయించిన ఎల్బీనగర్ సీటును సుధీర్రెడ్డి డబ్బు మూటలతో కొనుగోలు చేశాడని మండిపడ్డారు. అయినప్పటికీ పార్టీ నిర్ణయం మేరకు తాను సుధీర్రెడ్డికి మద్దతు తెలిపి గెలిపించానన్నారు. తాను సుధీర్రెడ్డి మాదిరిగా నీచపు రాజకీయాలు చేయనని, నిబద్ధతతో కూడిన రాజకీయాలు మాత్రమే చేస్తానన్నారు. అందువల్లనే ఎలాంటి పదవిలో లేనప్పటికీ గత 16 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై ఉంటున్నానన్నారు. సుధీర్రెడ్డి మాత్రం పదవుల కోసం, అక్రమ ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రజలను మోసం చేశాడన్నారు. సిరీస్ భూములను మంత్రి కేటీఆర్ అండదండలతో స్వాహా చేయలేదని నిరూపించే ధైర్యం, నైతికత సుధీర్రెడ్డికి లేదన్నారు. తాను కేవలం ఎన్నికల కోసం ఈ ఆరోపణలు చేయడం లేదని, రుజువులతో సహా ప్రజల ముందు ఉంచానన్నారు. తాను సుధీర్రెడ్డిపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని, ఒకవేళ తన ఆరోపణలు తప్పని సుధీర్రెడ్డి నిరూపిస్తే ఎన్నికల బరి నుంచే కాకుండా రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని సామ రంగారెడ్డి సవాల్ విసిరారు. సిరీస్ భూములను స్వాహా చేయలేదని నిరూపించకపోతే ఎన్నికల పోటీ నుంచే కాకుండా రాజకీయాల నుంచి సుధీర్రెడ్డి తప్పుకోవాలని సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. సుధీర్రెడ్డి స్వాహా చేసిన సిరీస్ భూముల ప్రక్కనే గల మాల్ మైసమ్మ అమ్మవారి సాక్షిగా ఎల్బీనగర్ నడిగడ్డ నుంచి విసిరిన సవాల్ను స్వీకరించే ధైర్యం సుధీర్రెడ్డికి లేదన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్నింటినీ స్వాహా చేసిన సుధీర్రెడ్డి ఈసారి గెలిస్తే ప్రైవేట్ భూములను కూడా చెరబడతాడన్నారు. సుధీర్రెడ్డి అక్రమాలు మరికొన్ని ప్రజల ముందు ఉంచుతానన్నారు. ఒక్క సిరీస్ భూముల విషయంతోనే ఆగకుండా సుధీర్రెడ్డి అవినీతి, అక్రమాలను వెబ్సిరీస్ మాదిరిగా ప్రజల ముందు ఉంచుతానన్నారు. సుధీర్రెడ్డి కబ్జాలు, రౌడీయిజంతో అలసి పోయిన నియోజకవర్గ ప్రజలు ప్రజాస్వామ్య ఎల్బీనగర్ కోసం బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్మహేశ్వర్రెడ్డి, నాయికోటి పవన్కుమార్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

అభివృద్ధి ప్రధాత దేవిరెడ్డి కారు గుర్తుకు ఓటేయండి
అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి
ఎన్నికల ప్రచారంలో వనస్థలిపురం బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలమధ్య ఉంటు కాలనీల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ అద్యక్షుడు చింతల రవికుమార్‌గుప్తా కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు , దేశంలో ఎక్కడా లేని పార్కులు ఏర్పాటు చేసిన అభివృద్ధి ప్రధాత సుధీర్‌రెడ్డి గెలుపు అభివృద్ధి మలుపు అని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చింతల రవికుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు వనస్థలిపురంలో ఇంటింటికి తిరిగి విస్త్రత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా చింతల రవికుమార్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అనేక రకాలుగా అభివృద్ధి సాధించిందని, ఆనాటి తెలంగాణకు అన్ని విధాలుగా మారి అభివృద్ధి చెందిన ఈ నాటి తెలంగాణకు ప్రజలు బేరీజు వేసుకుంటు అభివృద్ధికే పట్టం కట్టాలని తెలంగాణ తెచ్చిన కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేయాలని నిశ్చయించకున్నారని ఆయన తెలిపారు. ఎల్బీనగర్ అభివృద్ధిని చూసిన నియోజకవర్గం ప్రజలంతా అభివృద్ధి ప్రదాతకే పట్టం కట్టాలనే కృత నిశ్చయంగా ఉన్నారని ప్రజల ఆశీర్వాదంతో ఎల్బీనగర్‌లో గులాబీ జెండా ఎగుర వేస్తామని చింతల రవికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్రక్యమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి మధు గౌడ్, ఆనంద్‌రాజ్, అబ్బనగోని అజయ్‌కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# 35వ ప్రపంచ ఎల్‌పిజీ అసోసియేషన్ ఫోరమ్‌లో ఇండియన్ ఆయిల్



హైదరాబాద్, మేజర్ న్యూస్: 35వ ప్రపంచ ఎల్పీజీ అసోసియేషన్ ఫోరమ్ ఇటీవల రోమ్ నగరంలో జరిగింది. ఈ ఈవెంట్ లో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్ ఎల్పీజీ రంగంలో ప్రపంచ నాయకత్వానికి కార్పొరేషన్ తమ నిబద్ధతను చాటుకుంది. 'జస్ట్ ఎనర్జీ' థీమ్తో ఇది నిర్వహించారు. 125 పైగా ఎక్కువ దేశాల నుంచి 300 కంపెనీలు ఇందులో పాల్గొన్నాయి. ఎల్పీజీ పరిశ్రమలో సానుకూల మార్పును తీసుకురావడానికి ఇండియన్ ఆయిల్ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో వీ సతీష్ కుమార్ ఎల్పీజీ పరిశ్రమకు సంబంధించిన కీలకమైన విషయాలపై అమూల్యమైన అంతర్దృష్టులను పంచుకున్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఊహించిన విధంగా ప్రతి ఇంటికి వంట గ్యాస్ అందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన విజయంపై వీ సతీష్ కుమార్ దృష్టిని ఆకర్షించారు. ఇండియన్ఆయిల్తో సహా ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) సమిష్టిగా 100 మిలియన్లకు పైగా ఎల్పీజీ కనెక్షన్లను జారీ చేశాయని, ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో, ఇండోర్ కాలుష్యాన్ని తగ్గించడంలో సాధించిన విజయాన్ని చెప్పారు. గ్లోబల్ బయో ఫ్యూయల్ అలయన్స్ అప్డేట్లను కూడా పంచుకున్నారు. ఇండియన్ ఆయిల్ చురుగ్గా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ రెన్యూవబుల్స్లో అంతర్దృష్టులను అందించారు.

# ఎన్నికల కురుక్షేత్రంలో కృష్ణుడి పాత్ర

● కాంగ్రెస్ గ్రాఫ్ పెంచిన నియోజకవర్గ కోఆర్డినేటర్ ● కాంగ్రెస్ గెలుపుకై సత్యం శ్రీరంగం ఆరాటం ● టిడిపి ఓటర్లను మలుపు తిప్పిన సత్యం శ్రీరంగం ● అధికార పక్షంపై అస్త్ర శస్త్రాలు సిద్ధం ● ఎమ్మెల్యేపై ఎక్కుపెట్టిన విమర్శలు ● గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: రాజకీయాల్లో నిస్వార్థత తక్కువ. అయితే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినప్పటికీ తనకు రాకపోయినా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించేందుకు సత్యం శ్రీరంగం చేస్తున్న కృషి ఎంతో గొప్పది. కురుక్షేత్ర యుద్ధంలో కృష్ణుడి పాత్రలా ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ ను గెలిపించేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ కోఆర్డినేటర్ సత్యం శ్రీరంగం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి రమేష్ కొత్తవాడైనప్పటికీ సత్యం శ్రీరంగం అభ్యర్థి వెన్నంటి ఉంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ప్రచారంలో తనదైన శైలిలో ముద్ర వేసుకునే విధంగా ముందుకు సాగుతూ అధికారపక్షంపై విమర్శలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీ గ్రాఫును అమాంతంగా పెంచేశారు. దీంతో కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలువులో నువ్వా నేనా అన్న రీతిలో కొనసాగుతోంది. మరోవైపు గతంలో తెలుగుదేశం పార్టీలో పని చేసిన అనుభవం ఉన్న సత్యం శ్రీరంగం ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీలో లేకపోవడంతో ఆ ఓటర్లను కాంగ్రెస్ వైపు తిప్పడంలో సక్సెస్ అయ్యారు. సత్యం శ్రీరంగం వ్యూహంతో కూకట్ పల్లి నియోజకవర్గం లో రేవంత్ రెడ్డి హాజరైన భారీ బహిరంగ సభకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు



ఏకంగా జెండాలు కండువాలతో హాజరు కావడం వెనుక సత్యం శ్రీరంగం వ్యూహం అని చెప్పక తప్పదు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి తన కప్పగించిన బాధ్యతను బుజస్కందాలపై వేసుకొని అభ్యర్థి గెలువు కోసం కృషి చేస్తున్నారు.

# బిజెపితోనే అభివృద్ధి సాధ్యం

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు
- ఎమ్మెల్యేగా రవికుమార్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి
- వివేకానంద నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, అభివృాఎద్ధి జరగాలంటే భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాగానే రైతులు పండించే పంట క్వింటాల్ కు రూ.3,100 గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఉజ్వల కలెక్షన్ ఉన్నవారికి సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపారు. తెలంగాణ పరిశ్రమ రంగంలో ఈ ప్రాంత నిరుద్యోగులకు ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. కేసీఆర్ మాట తప్పే మనిషిగా మిగిలిపోయాడని, మోడీ మాట నిలబెట్టుకునే మనిషిగా ఉండిపోయాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలు రాజ్యమేలే రోజులు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, పేదల రావాలంటే బీజేపీని గెలిపించాలని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానన్న కేసీఆర్ ఎందుకు విస్మరించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో, కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గోపాలరావు, సాయి, శంకర్ రెడ్డి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుంది

- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కడదాం
- నీతి నిజాయితీ పరుడు, ఉద్యమ నాయకుడు మధు యాష్కి గౌడ్‌ను గెలిపించుకుందాం - ప్రజా స్వామ్య తెలంగాణ సాధించుకుందాం
- వనస్థలిపురం ఇంటింటి ప్రచారంలో కుట్ల నర్సింహ్మా యాదవ్

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుద్వారానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మయాదవ్ కోరారు. అవినీతి రహిత పాలన కోసం, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడం కోసం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్ సతీమణి సుచి యాష్కి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కుట్ల నర్సింహ్మ వనస్థలిపురంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి అనూహ్య స్పందన వస్తుందని ప్రజల ఆశీర్వాదంతో మధు యాష్కి గౌడ్ గె లుపు ఖాయమన్నారు. ముఖ్యంగా పదేండ్ల టీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందులో భాగంగానే తెలంగాణ ఇచ్చిన



కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని తెలంగాణ ప్రజలు కంకణ బద్ధులై ఉన్నారని కుట్ల నర్సింహ్మ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకపోతున్న కాంగీ 'రేసు'

## ఆరు గ్యారెంటీలకు ఆ ర్షితులౌతున్న జనం

## పట్టుదలతో గడగడపకు వెళుతున్న పార్టీ నాయకులు

వెంగళరావునగర్/రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో దూసుకుపోతోంది. దీనికితోడు పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు జనం ఆకర్షితులవుతున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఎక్కడ చూసినా పార్టీ కార్యక్రమాలకు జనం పెద్ద ఎత్తున హాజరవడమే ఇందుకు నిదర్శనమని వారంటున్నారు. ఇదిలా ఉండగా పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి అజహరుద్దీన్‌కి తోడుగా రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, మరో నాయకుడు ఉపేందర్‌రెడ్డి పార్టీలోకి రావడంతో పార్టీకి బలం పెరిగింది. వీరితోపాటు పార్టీ సీనియర్ నాయకుడు భవానిశంకర్ తదితరులు ప్రచార కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వారంతా బాధ్యతలను కలిసి పంచుకుంటున్నారు. నిత్యం ఉదయం కొన్ని బస్తీలు, సాయంత్రం కొన్ని బస్తీలను ఎంచుకొని విడివిడిగా వారు గడపగడపకు వెళ్లి ప్రచారాన్ని సాగిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం డివిజన్ పరిధిలోని కార్మికనగర్, బ్రహ్మశంకర్‌నగర్, ఓంనగర్ తదితర బస్తీలలో నవీన్ యాదవ్ ప్రచారంతో బీజీగా ఉంటే ఇంకో ప్రక్క శ్రీరాంనగర్ , హెచ్ఎఫ్‌నగర్ తదితర బస్తీలలో సీఎన్.రెడ్డి, భవానిశంకర్‌తో కలిసి అభ్యర్థి అజారుద్దీన్ పాదయాత్ర చేసి గత కాంగ్రెస్ పాలనలో పీజేఆర్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అంతేగాక గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలపై అనుసరించిన నియంత పోకడలను వారికి వివరించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే 500 కే వంట గ్యాస్, రాష్ట్రంలో ఎక్కడికి వెల్లిన ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం తదితర ఆరు గ్యారంటీలను విపులంగా ఓటర్లకు వివరిస్తున్నారు.



కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ఈ సందర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. శనివారం ప్రచార కార్యక్రమంలో పార్టీ నేతలు ఇక్బాల్, వినోద్, ముఖీమ్, గౌస్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నియోజకవర్గంలోని కాలనీల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి మంచి మద్ధతు లభిస్తోందని, ఇటీవల మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెంగళరావునగర్ డివిజన్ వెస్ట్ శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాలనీ వాసులు హాజరై తమ సంపూర్ణ మద్ధతును తెలియజేయడం ఇందుకు నిదర్శనమన్నారు. ఏదేమైనప్పటికీ చాపకింద నీరులా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో మంచి పట్టునే సాధించిందని చెప్పవచ్చు. అయితే ఓటర్ల నాడి ఎలా ఉందో, వారు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో ఈనెల 30న జరిగే పోలింగ్‌తో బట్ట బయలవుతుంది.

# మాగంటికి మద్దతుగా ఎర్రగడ్డ జైన్ సమాజ్



ఎర్రగడ్డ , మేజర్ న్యూస్. రాబోవు ఎన్నికల్లో మీకు అండగా ఉంటామని ఎర్రగడ్డ జైన్ సమాజ్ సభ్యులు మాగంటి గోపీనాథ్‌కు మద్దతు తెలిపారు. ఈ మేరకు వారు శనివారం జూబ్లీహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో మాగంటిని కలిసి ఘనంగా సన్మానించి ఎన్నికలపై చర్చించారు. ఈ సందర్భంగా వారితో మాగంటి గోపీనాథ్ మాట్లాడుతూ కులమతాలు, ప్రాంతాలు అను తేడా లేకుండా అందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నదే బీఆర్ఎస్ పార్టీ ఎజండ. ముఖ్యమంత్రిగా పాలన పగ్గాలు చేపట్టిన నాటి నుండి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలతో గత పది సంవత్సరాలుగా రాష్ట్రంలో కర్ఫ్యూ లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారు. మతాలపై రాజకీయం చేస్తు కొన్ని పార్టీల నాయకులు తమ పబ్బం గడుపుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోకుండా మీరు, కుటుంబ సభ్యులు కారు గుర్తుపై ఓటు వేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో దిగుతున్న నన్ను అత్యంత మెజార్టీతో గెలిపించాలని మాగంటి గోపీనాథ్ వారని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ నాయకులు సోయల్, జైన్ కమిటీ సభ్యులు మోతీలాల్ జైన్, నోరత్నమల్ జైన్, అనిల్ జైన్, గౌతం చంద్ జైన్, అశోక్ కుమార్ జైన్, అశోక్ తాతేడ్, మహేందర్ తాతేడ్, సుశీల్ తాతేడ్, లలిత్ జైన్, అజిత్ జైన్, మనీష్ జైన్, ప్రవీణ్ జైన్, అజయ్ జైన్, సత్యం, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ వెంటే ఆటోడ్రైవర్లు



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు ఆటోడ్రైవర్ల సంఘం జై కొట్టింది. దివంగత ఎమ్మెల్యే సాయన్న కుమార్తెకు అండగా ఉంటామని... 5 వార్డు గాంధీ నగర్ బస్తీకి చెందిన పలువురు ఆటోడ్రైవర్లు స్పష్టం చేశారు. ఆడబిడ్డను గెలిపించుకుని, కంటోన్మెంట్ లో గులాబీకి ఎదురులేదని చాటిచెబుతామన్నారు. ఈ మేరకు లాస్యనందిత సమక్షంలో పలువురు ఆటోడ్రైవర్లు బీఆర్ఎస్ లో చేరారు. తేలుకుంట సతీశ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గులాబీకండువా వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, గాలిమ్, ఫాసిమ్, రాజు, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎస్ రావు నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం



కాప్రా, మేజర్‌న్యూస్ : ఎ.ఎస్ రావు నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఉప్పల్ కార్పోరేటర్ రజిత ల్యాండ్ మార్క్ అపార్ట్మెంట్ వాసులను కలిసి... రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉప్పల్ నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపించి పంపాలని విజ్ఞప్తి చేసింది. ఉప్పల్ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామో... ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గం మొత్తం బాగుపడేలా పనిచేస్తామని, మీకు తోడుగా ఉండే మీ పరమేశ్వర్ రెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొత్త అంజి రెడ్డి, రాఘవ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండు పిఆర్‌సి బకాయిలు వెంటనే అమలు చేస్తాం

## - ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేస్తాం - ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధు యాష్కి గౌడ్





దిల్ సుఖ్ నగర్, మేజర్ న్యూస్ : కెసిఆర్ పాలనలో దగాపడ్డ ఆర్టీసీ కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. కెసిఆర్ అహంకారపూరిత పాలనకు ముగింపు పలకాలని కంకణం కట్టుకున్నమని ఆర్టీసీ ఉద్యోగ సంఘాల నాయకులు చెప్పారు.శుక్రవారం రాత్ర గడ్డి అన్నారంలో టి ఎస్ ఆర్ టి సి కార్మికుల చైతన్య యాత్రను కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కి గౌడ్ ప్రారంభించారు . ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తామని చెప్పారు.ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ విలీన ప్రక్రియ పూర్తి చేసి రెండు పి ఆర్ సి బకాయిలు వెంటనే చెల్లిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా అన్ని వసతులు సదుపాయాలు కల్పిస్తామన్నారు.ఆర్టీసీ యూనియన్ పునరుద్ధరణకు అనుమతి ఇస్తామన్నారు. ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకుడు రాజి రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓడిద్దాం కేసీఆర్ ను గద్దె దింపుదాం, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కరించుకుందామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హస్తం గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి , దర్పల్లి రాజశేఖర్ రెడ్డి టిజెఎస్ పల్లె వినయ్ , సిపిఐ రాజశేఖర్ రెడ్డి , యోగేశ్వర్ రెడ్డి , శంకరయ్య , వెంకటేశం, యాదయ్య, కాసీం లతోపాటు తదితర ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో అజారుద్దీన్ ప్రచారానికి జన నీరాజనం



హైదరాబాద్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అజారుద్దీన్, హైదరాబాద్ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి లు శనివారం శ్రీరామ్ నగర్, సంజయ్ నగర్,గంగ నగర్, హబీబ్ ఫాతిమా నగర్ ఫేస్ -1, లలో ఇంటిటికి పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు . గత 9 సంవత్సరాలనుండి జూబ్లీహిల్స్,రహమ్మత్ నగర్ డివిజన్ లో ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని. పేదలకు ఒక్క రేషన్ కార్డు కొత్తగా ఇవ్వలేదని,అర్హులైన ఏ ఒక్కరికి సహాయం అందలేదని బస్తీ ప్రజలు తమ నాయకులకు విన్నవించుకున్నారు. అజారుద్దీన్ కాంగ్రెస్ అధికారం లోకి రాగానే అమలు చేసే పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో డివిజన్ నాయకులు ఇబ్రహీం, సుల్తాన్, నాగరాజు, అరుణ్ గౌడ్, లింగ మూర్తి, అజార్, ఫయాజ్ పాషా,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కాల జ్ఞానంతో ప్రజలను చైతన్య పరిచిన మహనీయులు శ్రీ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి



విజయవాడ, మేజర్ న్యూస్: గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు సంఘ సంస్కర్త, తత్వవేత్త,దార్శినికుడు అయినటువంటి శ్రీ పోతులూరి వీర్రబహ్మేంద్రస్వామి వారి 415 జయంతి పూజా కార్యక్రమం కార్తీక శుద్ధ ద్వాదశి నాడు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు. ముందుగా స్వామి వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలజ్ఞానం ద్వారా ప్రపంచానికి భవిష్యత్ తెలిపి,మూఢ నమ్మకాలు పై చైతన్య పరిచి కాలజ్ఞాన తత్వాలను ప్రచారం చేసి కుల, మత, వర్గ,వర్ణ ప్రాంతాల భేదాలు లేకుండా మానవులు అందరు సమానమని సత్య మార్గం చూపిన గొప్ప దార్శనికుడు అని అన్నారు. సిద్దయ్యను శిష్యుడుగా చేర్చుకుని జ్ఞాన బోధన చేసి గురు,శిష్య బంధానికి గౌరవం తెచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చూపిన మార్గంలో అందరు పయనించి ఆయన బోధనలు ప్రచారం చేయాలని కోరారు. అనంతరం బ్రంహం గారి జీవిత చరిత్ర, చిత్ర పటాలు అందరికీ అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కార్యదర్శి కె.అచారి, మహిళా సంఘం అధ్యక్షురాలు కల్లూరి శ్రీవాణి,బీసీ నాయకులు యస్.పి.శేషగిరి రావు,యు వజన నాయకులు జవ్వాధి సుదీర్,మంగరాజు, మరడా న జేజిబాబు, పెద ప్రోలు బ్రహ్మం, సతీష్, దనాలకోట శ్రీనివాస్, సత్యవతి,నవత,రేణుక తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దానం ఇస్తే అమలు చేసే తీర్థం - జెపి నడ్డా



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ సీతాఫల్మండి లో బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డ శనివారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా నడ్డ మాట్లాడుతూ బిజెపిని అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రజలను కోరారు.. ప్రత్యేక తెలంగాణ కోసం విద్యార్థులు పోరాటం చేశారని, కానీ తెలంగాణ తెచ్చింది కెసిఆర్ కుటుంబం కోసమే అన్నట్టుగా ఉందన్నారు. కెసిఆర్ అభివృద్ధి కంటే అవినీతి ఎక్కువ చేశారని ఉదాహరణకు కాళేశ్వరం ప్రాజెక్టు ఏ నని వివరించారు.ధరణి వల్ల నిరుపేద రైతులు పేదవారు నష్టపోతున్నారని, ధరణి తెలంగాణ ప్రజలకు ఇష్టమే లేదన్నారు. బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు. వాగ్దానం ఇచ్చామంటే అమలు చేసి తీరుతామని అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని చెప్పారు. కామారెడ్డి ప్రజలకు మంచి అవకాశం దక్కిందని అన్నారు. టీఆర్ఎస్ హఠాత్తుగా బీఆర్ఎస్గా మారిందని, యూపీఏ కాస్త ఇండియా కూటమిగా మారిపోయిందని విమర్శించారు. తొమ్మిదేళ్ల వారి పాలనపై ప్రజలు విసిగిపోయారని, ఇక్కడి ప్రజలు బీఆర్ఎస్ నుంచి విముక్తి కోరుతున్నారు. ఈసారి తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మా విధానాలు ఉన్నాయి. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి ఎప్పుడు డబ్బులు అవసరమైనా అప్పుడు నీటి పారుదల పథకాలు పెట్టుకున్నారు. ప్రజాధనం అంతా కేసీఆర్ కుటుంబ సభ్యుల జేబుల్లోకి వెళ్ళింది.

## బీజేపి పార్టీ గెలుపుతో మీ భవిష్యత్తుకు బంగారు బాట లభిస్తుంది - లంకాల దీపక్ రెడ్డి

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. నియోజకవర్గంలో యేండ్ల నుండి కాంగ్రేస్, బీఆర్ఎస్ నాయకుల పాలన ఎలా ఉందో చూసారు, రాబోవు ఎన్నికల్లో బీజేపి పార్టీకి వక్క అవకాశం ఇచ్చి చూడండి, మీ కుటంబ సభ్యుల భవిష్యత్తుకు బంగారు బాట లభిస్తుందని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్, వినాయక్‌నగర్, నవీన్‌నగర్, బీజేఆర్‌నగర్, మహాత్మనగర్ తదితర బస్తీలలో లంకాల దీపక్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి శనివారం పాదయాత్ర చేశారు. ప్రజలతో దీపక్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రజల్లో ఉంటు మీ కష్ట సుఖాల్లో పాలుపంచుకొని ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నాను. అధికారం లేని కారణంగా సంబంధిత అధికారులు ఎన్నో సమస్యలను మరుగున పడేసారు. సంక్షేమ ఫలాలు కొంద మందికే పరిమితం కావడం ప్రజాస్వామ్యానికి మంచింది కాదు. అర్హులైన ప్రతీ కుటుంబానికి నాయం జరుగాలన్నదే బీజేపి పార్టీ సంకల్పం, బీజేపి పార్టీ గెలుతో ఈ స్వార్ధపూరిత పాలనకు చరమగీతం పాడడంతో పాటు ప్రధానమంత్రి మోధీ నాయకత్వంలో అవినీతి రహితంగా రాష్ట అభివృద్ధి జరుగుతుంది అలాగే నిస్వార్ధంగా అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుటుందని తెలియజేస్తు కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపి పార్టీని భలపర్చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధికార ప్రతినిధి కొలను సత్యానారాయణ, డివిజన్ అధ్యక్ష్యులు కనక రాజు, సీనియర్ నాయకులు బంగారు ప్రశాంత్, నేతలు రాందారి బాబు, చిన్న శ్రీను, ఆనంద్, చారి, చింటు, ప్రమీల, కళ తదితరులు పాల్గొన్నారు.




ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో హౌజింగ్ బోర్డ్ కాలనీ డివిజన్ లోని రాజీవ్ నగర్ కాలనీ క్రిస్ట్ గొస్పెల్ బాప్టిస్ట్ చర్చ్ లో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రార్ధనలు నిర్వహించిన చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బొంతు శ్రీదేవి యాదవ్..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభు దాస్, బన్నల గీత ప్రవీణ్,మాజీ కార్పొరేటర్లు గొల్లురి అంజయ్య గారు, పాజ్జురి పావని రెడ్డి,గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ ఎమ్మెల్యేతో, మాజీ ఎమ్మెల్యే సెల్ఫీ

# వాహ్!...క్యా సీన్ హై



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: సిట్టింగ్ ఎమ్మెల్యేతో, మాజీ ఎమ్మెల్యే సెల్ఫీ...వాహ్ క్యా సీన్ హై.... బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందర్భంగా శ్రీనగర్ కాలనీలో శనివారం సాయంత్రం ఓ రసవత్తర సన్నివేశం చోటు చేసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా పోటీపడిన బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అభ్యర్థి మాగంటి గోపీనాథ్, అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి పి.విష్ణువర్ధన్‌రెడ్డి నేడు ఒకే గూటి పక్షులైన సంగతి తెలిసిందే. అంతేగాక శనివారం ప్రచారంలో భాగంగా శ్రీనగర్ కాలనీలో ఒకే ప్రచార రథంపై పక్క పక్కనే నిలబడి మరీ సెల్ఫీలు కూడా దిగడం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపగా, ఓటర్లలో ఒకింత ఆశ్చర్యాన్ని నింపింది. ఓ కార్యకర్త కోరిక మేరకు విష్ణువర్ధన్ సెల్‌ఫోన్‌లో తనతోపాటు మాగంటి గోపీనాథ్‌తో కలిసి సెల్ఫీ దిగిన దృశ్యం పై ఫోటోలో చూడొచ్చు. దీంతో, ఔరా!... రాజకీయాల్లో పరిస్థితులు ఎప్పుడు ఏ విధంగా మారునో కదా అని ముక్కున వేలేసుకోవడం చూపరుల వంతయింది.

## సౌకర్యవంతమైన దుస్తులకు ప్రాధాన్యత ఇస్తాను

### రీనా మల్టీ డిజైనర్ స్టోర్‌ను ప్రారంభించిన నమ్రత శిరోద్కర్

### సృజనాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి రీనా మల్టీ డిజైనర్ స్టోర్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రతి మహిళ ఫ్యాషన్గా ఉండటం వారి వ్యక్తిగత విషయమని, నేను సౌకర్యవంతమైన దుస్తులు ధరించడానికే అధిక ప్రాధాన్యత ఇస్తానని ప్రముఖ నటి నమ్రతా శిరోద్కర్ అన్నారు. సందర్భాన్ని బట్టి దుస్తులు ధరించడం నాకు చాలా ఇష్టమని అన్నారు. జూబ్లీ హిల్స్లో రీనా మల్టీ–డిజైనర్ స్టోర్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. ఫ్యాషన్ బ్రాండ్ రీనా వ్యవస్థాపక, మేనేజింగ్ డైరెక్టర్ సునీతారెడ్డి భాగస్వామి జాన్వీకి ఈ స్టోర్ అద్భుతమైన మైలురాయిగా నిలిచింది.రీనా వ్యవస్థాపక మరియు మేనేజింగ్ డైరెక్టర్ సునీతారెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన షాపింగ్ అనుభవాన్ని అందించడంలో బలమైన అంకితభావం రీనాను చక్కదనం, విలాసానికి చిహ్నంగా మార్చింది. తన మార్గదర్శకత్వంతో, రీనా ఫ్యాషన్ పరిశ్రమలో కొత్త శిఖరాలకు చేరుకుంది. ఫ్యాషన్ ప్రియులు కోరుకునే కేంద్రంగా కొనసాగుతోంది. రీనా డిజైనర్లందరికీ వన్–స్టాప్ రూఫ్గా ప్రదర్శించబడింది. డిజైన్ ఔత్సాహికులను వారి సృజనాత్మక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఆహ్వానిస్తుంది. వారి కళాఖండాలను ప్రదర్శించడానికి వారికి సరైన వేదికను అందించింది. ఒకే ఆలోచన కలిగిన డిజైనర్ల మధ్య కనెక్షన్లు, సహకారాలు, స్ఫూర్తిని పెంపొందిస్తుంది.మల్టీ–డిజైనర్ స్టోర్ క్యూరేటెడ్ కోచర్ క్రియేషన్స్, స్టైలిష్ రెడీ–టు–వేర్ కలెక్షన్లు, స్టైల్–కాన్షియస్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన సంప్రదింపులు, వారి ప్రత్యేకమైన ఫ్యాషన్ అవసరాలు, కోరికలను తీర్చడం. రీనా సునీత రెడ్డి పార్ట్నర్ జాన్వీ దృష్టిలో డిజైన్ ఔత్సాహికులు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి , ఫ్యాషన్ ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి ఒక స్వర్గధామం సృష్టించారు. నగరంలో మరిన్ని స్టోరులు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని సునితా రెడ్డి తెలిపారు.

## తెలంగాణ తొలి-మలి దశ ఉద్యమ నేత బిఆర్ఎస్ నేత పి. పురుషోత్తం గుప్తా అనారోగ్యంతో మృతి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃతెలంగాణ తొలి,మలి దశ ఉద్యమకారుడు,గోషామహల్ నియోజకవర్గం బి.ఆర్.ఎస్. సీనియర్ నేత సంతోష్‌గుప్తా తండ్రి పి. పురుషోత్తం గుప్తా (82) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్‌లోగల ఆయన కుమారుడి నివాసానికి పార్టీలకు అతీతంగా పలువురు నేతలు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,సంఘ సేవకులు,కుల సంఘం నేతలు తదితరులు పాల్గొని ఆయన మృతదేహంమీద పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించి,ఆయన కుమారుడు పి. సంతోష్ గుప్తాను,మాజీ కార్పొరేటర్ పి.మమత సంతోష్ గుప్తాలనుకల్సి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనారోగ్యంతో మృతి చెందిన పి. పురుషోత్తం గుప్తా ప్రధానంగా 1969లో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించి,32 రోజులపాటు జైలు జీవితాన్ని అనుభవించాడు. 2001నుంచి సి.ఎం. కె.సి.ఆర్.తోకల్సి తెలంగాణ మలి దశ ఉద్యమంలోకూడ పాల్గొని పెద్ద ఏత్తున పోరాటం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పురుషోత్తం గుప్తాది ఎంతో పాత్ర ఉందని, ఆయన తొలి,మలి దశ ఉద్యమాల్లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటంచేసి, తెలంగాణ సాధన ఉద్యమానికి ఊపిరిపీల్చారు. పి. పురుషోత్తం గుప్తా అంతిమ యాత్ర దిల్‌సుఖ్‌నగర్‌నుంచి బయలుదేరి,అంబర్‌పేట్‌లోని శ్మశాన వాటికలో ఆయన కుటుంబ సభ్యులు,బంధు,మిత్రులు పాల్గొని మృత దేహనికి అంత్య క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శంకర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు డి.మోహన్, రాంచందర్‌రాజు,జర్నలిస్టులు గజ్జల వీరేష్,నెల్లి రవి, సంతోకుమార్,కాలే అమర్‌నాథ్,మల్లేష్,శివకుమార్,శ్రీధర్ మురహరి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ వారి ఆధ్వర్యంలో జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా న్యాయసేవలు ,చట్టాలపై అవగాహన సదస్సు



సోమాజిగూడా/మేజర్ న్యూస్: నవంబర్ 26 వ తేదీ జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ రోజు న్యాయసేవలు మరియు చట్టాల పై అవగాహన అనే అంశం పై హైదరాబాద్ మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు బంజారాహిల్స్ లోని సుల్తాన్ ఉల్ ఉలూమ్ లా కాలేజీ ఆవరణలో సదస్సు నిర్వహించారు.ఈ సదస్సుకు రాష్ట్ర తెలంగాణ లీగల్ సర్వీసెస్ సభ్య కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ చట్టాల అమలు తీరును లా కాలేజీ విద్యార్థులకు వివరించారు.చట్టాలు వున్నది ప్రజా హక్కులు పరిరక్షించటానికి అని, వాటిని సక్రమంగా అమలు పరిచేలా చూడటం మన కర్తవ్యమని ఉద్బోధించారు. అలాగే విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు సాధించి తాము చదివిన కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి మరియు లీగల్ సర్వీసెస్‌అధ్యక్షురాలు ఎస్. ప్రేమావతి మాట్లడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పరచిన ఉచిత న్యాయ న్యాయ సేవలు ఉన్నాయని, అర్హులైన వారు వాటిని పొందవచ్చుని , పట్టణం లో వివిధ ప్రాంతాలలో ఉచిత న్యాయ సలహా మరియు సహాయకేంద్రాలు ఉన్నాయని వాటిలో లో సేవలు అందించటానికి సంస్థ యొక్క కార్యదర్శి, పానెల్ అడ్వొకేట్లు ,పారా లీగల్ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు , ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించవలసినదిగా విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ సంస్థ కార్యదర్శి కే.వీ.చంద్రశేఖర్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది . స్థానిక పోలీస్ వారు,సంస్థ కోఆర్డినేటర్ అబ్దుల్ వాసి పారాలీగల్ వాలంటీర్లు మజీదుద్దిన్,మొహమ్మద్ రజాక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలి

### బిఆర్ఎస్ కార్వాన్ అభ్యర్థి మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లోనున్న సమస్యలు తీరాలంటే త్వరలో జరిగే అసెంబ్లీ ఏన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని బి.ఆర్.ఎస్. కార్వాన్ నియోజకవర్గం ఏమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ శనివారం నియోజకవర్గంలోని పలు బస్తీల్లో పాదయాత్రచేసి,స్థానిక ప్రజలనుకల్సి అభ్యర్థించారు. నగరంలో మతసామరస్యం నెలకొనాలంటే,కారు గుర్తుకే ఓటువేయాలని, బి.జె.పి.,కాంగ్రెస్ పార్టీలవల్ల ఓరిగేది ఏమిలేదని, కారు గుర్తుకు ఓటువేస్తే,రాష్ట్రాభివృద్ధికి పాటుపడినట్లు అవుతుందన్నారు.

### మెహిదీపట్నం డివిజన్‌లో పాదయాత్ర చేసిన బి.ఆర్.ఎస్.నాంపల్లి అభ్యర్థి సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃబి.ఆర్.ఎస్.నాంపల్లి ఏమ్మెల్యే అభ్యర్థి సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ శనివారం మెహిదీపట్నం డివిజన్ అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆనంద్‌కుమార్‌గౌడ్ పార్టీ నేతలతోకల్సి డివిజన్‌లోని శాంతినగర్,హరిజన్ బస్తీ,సాయినగర్‌కాలనీ తదితర ప్రాంతాల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి స్థానిక ఓటర్లనుకల్సి కారు గుర్తుకే ఓటువేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మెట్టు నట్‌రాజ్‌కుమార్‌తోపాటు పార్టీ నేతలు,పార్టీ కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; సంజీవపురం లో ముదిరాజ్ సంఘం నేతలు బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ సమక్షం లో బీ ఆర్ ఎస్ లో చేరారు. కార్పొరేటర్ కంది శైలజ, నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భాగంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ అన్ని వర్గాలకు చెందిన వారు తమ పార్టీ కి మద్దతు తెలిపేందుకు సిద్ధపడుతున్నారని పేర్కొన్నారు.

## సీతాఫల్‌మండిలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిన యువత



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి ఆదం సంతోష్ కుమార్, కొండల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరిన యువత. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : టిఆర్ఎస్ పార్టీ సమావేశాలకు తనను పిలవడం లేదని ప్రశ్నించిన సీనియర్ నాయకులు దిలీప్ ఘనాటే పై దాడి జరిగిన ఘటన సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది ఇన్స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం.. గన్ ఫౌండ్రీ డివిజన్లోని హనుమాన్ వ్యాయామశాల ప్రాంతంలో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ మమత గుప్తా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దిలీప్ గనాటే పార్టీ కార్యక్రమ వివరాలు తనకెందుకు తెలపడం లేదని అక్కడున్న నాయకులను ప్రశ్నించారు. ఈ సమయంలో అక్కడ ఉన్నసుల్తాన్ బజార్ డివిజన్ మాజీ కార్పొరేటర్ రామచందర్ రాజు కోపంతో దిలీప్ గణాటే పై దాడి చేయడంతో నుదుటి ప్రాంతంలో గాయమై రక్తస్రావం జరిగింది .దీనిపై దిలీప్ గానాటే తన అనుచరులతో కలిసి సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. రామచంద్రరావు పై ఎఫ్ ఐ ఆర్ ను నమోదు చేసిన పోలీసులు చికిత్స నిమిత్తం దిలీప్ గానాటి కోరిక మేరకు హైదర్గూడా లోని అపోలో ఆసుపత్రికి పంపించామని ఇన్స్పెక్టర్ వెల్లడించారు. ఇరువర్గాలను శాంత పరిచిన ఇన్స్పెక్టర్ గొడవను పెద్దది కాకుండా అదుపులోకి తెచ్చామని పేర్కొన్నారు.

# రంగంలోకి దిగిన టైగర్ సిటీ టైగర్

- వైయస్సార్ టిపి యూత్ లీడర్‌ను టిఆర్ఎస్‌లో చేర్పించిన పీవీ శ్రీరమణ మాట ఇస్తే గెలిపించే నైజం
- ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు గెలుపు లక్ష్యంగా పనిచేస్తున్న సిటీ టైగర్

కె పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: సిటీ టైగర్ గా పేరొందిన పీవీ శ్రీ రమణ రంగంలోకి దిగారు. ఎన్నికల సందర్భంగా ఎవరికైనా మాట ఇస్తే మడమ తిప్పని విధంగా పనిచేసే గెలిపించేది ఆయన నైజం. కూకట్పల్లి నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు గెలువు కోసం కృాఎషి చేయడంలో భాగంగా ఇతర పార్టీలకు చెందిన నాయకులను టిఆర్ఎస్ లో చేర్పిస్తున్నారు. వైయస్సార్ పార్టీ రాష్ట్ర యూత్ కోఆర్డినేటర్ కొండ సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ కు చెందిన తన మిత్రబృాఎందం 500 మంది కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృాఎష్ణారావు సమక్షంలో బీ ఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆరుభవించిన భారత రాష్ట్ర సమితి రెండుసార్లు అధికారంలోకి వచ్చిందని మూడోసారి అధికారంలోకి వస్తే హైదరాబాద్ నగరం మరింత అభివృాఎద్ధి చెందుతుందని అన్నారు. టిఆర్ఎస్ లో చేరిన నాయకులకు సముచితస్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



# అక్రమాల సుధీర్‌రెడ్డిని గద్దె దింపుదాం

- క్లీన్ ఇమేజ్ ఉన్న సామ రంగారెడ్డిని గెలిపిద్దాం
- బీజేపీ నేత, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి
- ఎల్బీనగర్లో బీజేపీ కి ఒక్క అవకాశమివ్వాలని పిలుపు



హయత్ నగర్, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే , అక్రమాల సుధీర్రెడ్డిని గద్దె దింపుదాం.. క్లీన్ ఇమేజ్‌ఉన్న బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డిని గెలిపిద్దాం అని బీజేపీ నేత, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పిలువునిచ్చారు. శనివారం మన్సూరాబాద్ డివిజన్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృాఎత్వంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరిగి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డిని బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కాలనీ వాసులను బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి కాలనీ వాసులను కలిసి స్వచ్ఛమైన పాలన కోసం ఒక్కసారి అవకాశం ఇవ్వాలని తెలిపారు. లెక్చరర్స్ కాలనీ, టీ నగర్ కాలనీ -వివిధ అపార్ట్మెంట్స్, బాలాజీ నగర్, శ్రీ వెంకటేశ్వర కాలనీ, ఎల్లారెడ్డి కాలనీ ఫేజ్ -2, నుంచి పవనగిరి కాలనీ ఫేస్ -1,2 లో నుంచి బొమ్మల గుడి ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ మారిన గులాబీ పార్టీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. ఎల్బీనగర్ ప్రజలు రామ్మోహన్గౌడ్టాక్స్ కట్టాల్సిన పరిస్థితి ఉంటుందని ప్రచారం చేశారని, ఇప్పుడు ఇరువురి కుటుంబాలు జన్మజన్మల బంధంలా పలకిరింపులను ఎల్బీనగర్ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇలాంటి దిగజారుడు పార్టీకి అభ్యర్థికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలువునిచ్చారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. గత పదిహేనేండ్లుగా పైగా రాజీ లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న సామ రంగారెడ్డికి ఒక్క అవకాశం ఇవ్వాలని పిలువునిచ్చారు. ప్రజల పట్ల ఎన్నికల ప్రచారంలో అపూర్వమైన స్పందన బీజేపీ కి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ వాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు నవీన్ యాదవ్

## కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు అని వెల్లడి

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. గత పది సంవత్సరాలగా బీఆర్ఎస్ పాలనపై విసిగిపోయిన ప్రజలు ఈ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంలో ఎలాంటి సందేహం లేదని కంటెస్టెడ్ అభ్యర్థి, కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని శ్రీరాంనగర్ నుండి ఎస్పీఆర్‌హిల్స్ వరకు ఉన్న బస్తీలలో గడపగడపకు వెల్లి ఆ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కర పత్రాన్ని ప్రతీ వక్కరికి అందజేస్తు కాంగ్రెస్ పార్టీ గెలుపుతో అమలుపరచనున్న సంక్షేమ పథకాల వివరాలను వివరించి హస్తం గుర్తుపై ఓటు వేసి నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయలన్న దృక్పదం ఉన్న అజారుద్దీన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పాదయాత్ర చేస్తున్న క్రమంలో మాగంటి గోపీనాథ్ అనుచరులు చేసిన నియంత శేష్టలను మా దృష్టికి తీసుకవచ్చి వాపోతున్నారు. ప్రతీ చోట కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ స్వచ్ఛంగా మీ వెంట మేముంటామంటు ముందుకు వస్తున్నారు. రాబోవు ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లవ్‌కుమార్, అక్రమ్, అనిల్ ముదారాజ్, సత్యం, మల్లేష్ గౌడ్, లక్ష్మణ్, హైదర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ గెలుపుకి కృషి చేస్తున్న మురళి గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ ని గెలిపించడానికి జూబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎంఎల్ఏ జి.మురళి గౌడ్ కృాఎషి చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం పలువురితో అజారుద్దీన్ ని కలిసి మాట్లాడారు. మురళి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని, 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా పథకం అమలు చేస్తామని, యువ వికాసం పథకం కింద విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కల్పిస్తామని, 500/- రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని మురళి గౌడ్ తెలిపారు.

# అసెంబ్లీ ఎన్నికలో బీజేపీ గెలుపు ఖాయం

## - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్, మేజర్ న్యూస్: అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలువు ఖాయమని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి అన్నారు. శనివారం ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలువు కోసం ఆయన డివిజన్ పరిధిలోని ద్వారకమై నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ లో గెలిచి తన స్వార్థం కోసం బీఆర్ ఎస్ లో చేరి చేస్తున్న అక్రమాలను ప్రజలకు వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృాఎద్ధి పనులు కార్పొరేటర్ల కు సంబంధించిన జీహెచ్ ఎంసీ నిధుల నుంచి వస్తున్నాయని, అభివృాఎద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక నయా పైసా కూడా తీసుకురాలేదని వివరించారు. ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని, ఒకే పార్టీకి చెందిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ఉంటేనా అభివృాఎద్ధి శరవేగంగా జరుగుతుందని కాలనీవాసులకు వారు తెలిపారు.



# పాతబస్తీ అభివృద్ధి చెందాలంటే బిజెపి తరపున తనను ఎమ్మెల్యేగా గెలిపించాలి

## -పార్టీ అభ్యర్థి మేఘారాణి అగర్వాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో బి.జె.పి. పార్టీపట్ల ప్రజల్లో రోజు రోజుకు ఆదరణ పెరిగిపోతున్నందున,రాష్ట్రంలో ప్రత్యేకంగా బి.జె.పి.ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని,అందుకుగాను చార్మినార్ ఏమ్మెల్యేగా తనను గెలిపిస్తే,పాతబస్తీ అభివృద్ధికి ఏనలేని కృషి చేస్తానని బి.జె.పి. చార్మినార్ ఏమ్మెల్యే అభ్యర్థి మేఘరాణి అగర్వాల్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గంలోని ఖబుతర్‌ఖానా,గతరికా నాకా తదితర బస్తీల్లో పాదయాత్రచేసి,ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి బి.జె.పి. పార్టీ మేనిఫెస్టో కరపత్రాన్ని మహిళలకు అందజేసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా మేఘారాణి అగర్వాల్ మాట్లాడుతూ పాతబస్తీలో రోడ్ల విస్తరణ,మహిళల భద్రత,కొత్త డ్రైనేజీ వ్యవస్థ,బస్‌స్టాండ్ అభివృద్ధి,పర్యాటక స్థలాల అభివృదికి తాను మొదటి ప్రాధాన్యతను కల్పిస్తానని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో బి.జె.పి. సీనయర్ నేత పవన్ మిశ్రా,బి.జె.పి. జాతీయ నాయకుడు మహేష్ అగర్వాల్,బి.జె.పి. నేతలు,కార్యకర్తలు,మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వమే : మంత్రి తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: మళ్ళీ రాష్ట్రంలో ప్రభుత్వమే అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో 15 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగాలని కోరుకుంటున్నారని, అది కెసిఆర్ నాయకత్వంలోనే సాధ్యమని గుర్తించారని తెలిపారు. రోజు రోజుకు పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని, వివిధ పార్టీల నుండి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు గర్వంగా చెప్పుకునే విధంగా ప్రభుత్వం కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాల లో చేశామని, ఇది కొనసాగాలని నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. తప్పకుండా అత్యంత భారీ మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కొత్తపల్లి వీరేందర్ గౌడ్, రాహుల్ యాదవ్, లక్ష్మణ్, దేవేందర్, రవి యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూతురు నర్సింహ, అర్జున్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# 'జై కాంగ్రెస్'అంటున్న ముషీరాబాద్

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :వైయస్ఆర్ పార్క్ ఆర్ సీ గుట్ట ,బాప్టిస్టు చర్చి,రాంనగర్ రామాలయం, తదతర ప్రాంతాల్లో నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి అంజన్‌కుమార్ యాదవ్ పాదయాత్ర చేసారు. కాంగ్రెస్ ఆరుగ్యారెంటీలకు ప్రజల స్పందన బావుందని అంజన్‌కుమార్‌యాదవ్ అన్నారు. హస్తం గుర్తు, బ్యాలెట్ పత్రంలో నెంబర్ 1 కు ఓటువేయాలని అంజన్ కోరారు ముషీరాబాద్ నియోజకవర్గంలో ప్రజలు 'జైకాంగ్రెస్' అంటున్నారని ద్విముఖ పోటీలో కాంగ్రెస్ అభ్యర్థి అంజన్ గెలుపు ఖాయమని తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం.నర్సయ్య అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలను ఎవ్వరూ నమ్మరని ,రెండు పార్టీలు ఒక్కటేనని అన్నారు. . కాంగ్రెస్‌కు సంఘీభావంగా తెలంగాణ జనసమితి పాదయాత్రలో పాల్గొంది.ముసీరాబాద్ రేసులో నెంబర్ 1లో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అంజన్ గెలుపు ఖాయమని నర్సయ్య పేర్కొన్నారు.

## సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే గోషామహల్‌లో బి.ఆర్.ఎస్. పార్టీ విజయం సాధిస్తుంది- దాసోజు శ్రవణ్‌కుమార్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం. కె.సి.ఆర్. ప్రవేశపెట్టిన,అమలు చేస్తున్న పథకాలే త్వరలో జరిగే ఎన్నికల్లో బి.ఆర్.ఎస్. పార్టీ గోషామహల్ నియోజకవర్గంలో ఘన విజయం సాధించడం తథ్యమని బి.ఆర్.ఎస్. పార్టీ నగర ఇన్‌ఛార్జీ దాసోజు శ్రవణ్‌కుమార్ పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్. గోషామహల్ ఏమ్మెల్యే అభ్యర్థి నందకిశోర్ వ్యాస్‌కు మద్ధతుగా ఆయన రహీంపురాలోని పలు బస్తీల్లో మాజీ కార్పొరేటర్ టి. పరమేశ్వరిసింంగ్‌తోకల్సి పాదయాత్రచేసి ఇంటింటికివెళ్ళి ఓటర్లనుకల్సి పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కరపత్రాన్ని అందజేసి ఏన్నికల ప్రచారం నిర్వహించి, అభ్యర్థించారు. ఈ సందర్బంగా దాసోజు శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గంలో పలు సమస్యలు తాండివిస్తున్నాయని,స్థానిక ఏమ్మెల్యే సరిగ్గా పట్టించుకోకపోవడంవల్లనే, స్థానికులు పలు సమస్యలతో ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆయన చెప్పారు. తమ పార్టీ తరపున ఎన్నికల్లో పోటీచేస్తున్న నందకిశోర్ వ్యాస్‌కు ఈసారి ఒకసారి అవకాశం ఇస్తే,పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర మంత్రి కె.టి.ఆర్. గోషామహల్ నియోజకవర్గంను దత్తత తీసుకుని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని వాగ్దానం చేశారని ఆయన గుర్తు చేశారు.

# టూన్ ఫెస్ట్ 2023: ఎ వర్ల్డ్ ఆఫ్ క్రియేటివిటీ అండ్ ఫన్ ఎట్ ఆర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ స్కూల్

సోమాజిగూడా/మేజర్ న్యూస్: బాచుపల్లిలోని ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్ యొక్క మొట్టమొదటి టూన్ ఫెస్ట్లో ఉత్సాహవంతులైన యువకులు తమ సృజనాత్మకతను ఆవిష్కరించడానికి మరియు కార్టూన్లు, సంగీతం మరియు వినోదాల ప్రపంచంలోకి ప్రవేశించడానికి సిద్ధంగా ఉన్నారు. నవంబర్ 25, 2023న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు నిర్వహించబడుతుంది. పండుగ నవ్వు, ఉత్సాహం మరియు ప్రతిభతో నిండిన రోజు అని వాగ్దానం చేస్తుంది. ఈ ఈవెంట్కు ప్రముఖ నేపథ్య గాయని మరియు వాయిస్ ఆర్టిస్ట్, ఆమె ఆకర్షణీయమైన గాత్రం మరియు బహుముఖ ప్రజ్ఞకు పేరుగాంచిన గీతా మాధురి పాల్గొననున్నారు. టూన్ ఫెస్ట్ పాల్గొనే వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి మరియు ఉత్తేజకరమైన బహుమతులను గెలుచుకోవడానికి అనేక పోటీలు మరియు కార్యకలాపాలను అందిస్తుంది. ఈవెంట్లో పబ్లిక్ స్పీకింగ్ పోటీ ఉంటుంది, ఇది పాల్గొనేవారిని పదాల కళ ద్వారా వ్యక్తీకరించడానికి సవాలు చేస్తుంది. అంతేకాకుండా, కార్టూన్ క్యాప్షన్ రైటింగ్ పోటీ పాల్గొనేవారి తెలివి మరియు హాస్యాన్ని పరీక్షిస్తుంది. క్లే మోడలింగ్, కామిక్ రీల్స్ మరియు ఫ్యాషన్ షో కూడా ఈవెంట్ యొక్క అగ్ర ఫీచర్లుగా ఉంటాయి. విద్యార్థులు కార్టూన్-మేకింగ్ మరియు మ్యాగజైన్ కవర్ కాంటెస్ట్లతో డిజిటల్ రంగాల సరిహద్దులను కూడా ముందుకు తెస్తారు. దీని తర్వాత స్టాండ్-అప్ కామెడీ, రాక్ బ్యాండ్ ప్రదర్శన మరియు నృాఎత్య పోటీలు ఉంటాయి.డిజిటల్ కార్టూన్ తయారీ పోటీ అయిన స్కిటూన్ సాంకేతికతను కళాత్మక మిశ్రమంలోకి తీసుకువస్తుంది. టూన్ మ్యాగజైన్ కాంటెస్ట్ డిజిటల్ మ్యాగజైన్ కవర్లను రూపొందించడానికి పాల్గొనేవారిని ఆహ్వానిస్తుంది, ఉత్సవాలకు వృాఎత్తి నైపుణ్యాన్ని జోడిస్తుంది.

# రాష్ట్రంలోని నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

## ఎమ్మెల్యేగా మూడోసారి మాధవరం కృష్ణారావును భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం .. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి గౌడ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్రంలోనే అభివృాఎద్ధిలో నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సాయి గౌడ్ అన్నారు. శనివారం ఓ సమావేశంలో సాయి గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ అభివృాఎద్ధి, సంక్షేమం చేసిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు కె దక్కుతుందన్నారు. పదేళ్లలో కూకట్ పల్లిలో అభివృాఎద్ధి పేద ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం రూపాయలతో అభివృాఎద్ధి చేసిన మాధవరం కృాఎష్ణారావును హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని అన్నారు. కళ్ళ ముందు కనిపిస్తున్న అభివృాఎద్ధిని చూసి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అదేవిధంగా అజాతశత్రువు అభివృాఎద్ధికి మారుపేరు మంచి మనిషి ఎమ్మెల్యేగా కృాఎష్ణారావును అత్యధిక మెజారిటీతో, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# డిసెంబర్ 3వ తేదిన నిర్వహించే ఎన్నికల కౌంటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః డిసెంబర్,3వ తేదిన నిర్వహించనున్న ఏన్నికల కౌంటింగ్‌ను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని డిప్యూటీ డి.ఈ.ఓ. అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బంజారహిల్స్‌లోని ఆదివాసి భవన్‌లో కౌంటింగ్ సూపర్‌వైజర్స్,కౌంటింగ్ అసిస్టెంట్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి,ప్రసంగించారు. ఈ సందర్భంగా అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో కౌంటింగ్ సూపర్‌వైజర్స్,కౌంటింగ్ అసిస్టెంట్‌లు,మైక్రో అబ్జర్వర్‌లు కౌంటింగ్‌లను నిర్వహించాలన్నారు. ర్యాండమైజేషన్ పూర్తి అయిన తర్వాత కౌంటింగ్ సూపర్‌వైజర్లు, అసిస్టెంట్‌లు తమకు కేటాయించిన డి.ఆర్.సి. కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించాలన్నారు. కౌంటింగ్ రోజున మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించాలని ఆయన సూచించారు. ఏన్నికల సంఘం సూచించిన మేరకు కౌంటింగ సూపర్‌వైజర్‌లు కేవలం కంట్రోల్ యూనిట్‌లను మాత్రమే లెక్కించాలన్నారు. సూపర్‌వైజర్లు కౌంటింగ్ సందర్బంగా ఫారం-17సి,పార్ట్1,ఫారం-2,ఫారం-20లను నమోదు చేయాలన్నారు. కౌంటింగ్ రోజు సిబ్బంది మొదటగా కంట్రోల్ యూనిట్‌ల సీలింగ్‌ను పరిశీలించాలన్నారు. అనంతరం కంట్రోల్ యూనిట్ ఆన్ బటన్‌ను క్లిక్ చేసి రిజల్ట్ బటన్‌ద్వారా ఓట్ల లెక్కింపు అభ్యర్థుల వారిగా ఫారం-17సి పార్ట్-2లో నమోదు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపులో భాగంగా ఏమైనా టె ండర్ ఓట్లు నమోదు అయితే వాటిని ప్రత్యేకంగా పరిశీలించి మొత్తం ఓట్లనుంచి టెండర్ ఓట్లను తీసివేసి లెక్కించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోమైక్రో అబ్జర్వర్‌లు ర్యాండమ్‌గా ఐదు పోలింగ్ స్టేషన్ల కంట్రోల్ యూనిట్‌లను పరిశీలించి ట్యాలీ చేస్తారని,కౌంటింగ్ సిబ్బంది ఫారం-17ఏలో ఏమోదైన ఓట్ల సంఖ్యను 17-సి ద్వారా ట్యాలీ చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన అనంతరం సంబంధిత అధికారులు ఫారంలో సంతకాలుచేసి,రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని ఆయన కోరారు. అనంతరం కంట్రోల్ యూనిట్ స్విచ్ ఆఫ్ చేసి బాక్స్‌లలో అమర్చాలని,అభ్యర్థులకు సమాన ఓట్లు నమోదు అయినచో రిటర్నింగ్ అధికారి డ్రా ద్వారా అభ్యర్థిని ఏంపిక చేస్తారని ఆయన చెప్పారు. కౌంటింగ్ సెంటర్‌వద్ద కౌంటింగ్ ఏజంట్‌లు 16 మందికి మించకుండ ఉండాలని,ప్రతి రౌండ్ తర్వాత అబ్జర్వర్‌లు రెండు కంట్రోల్ యూనిట్‌ల ఓట్లను క్రాస్ వెరిఫికేషన్ చేస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి కంట్రోల్ యూనిట్ ద్వారా నేరుగా శిక్షణ అందించడం జరిగింద న్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ మంగతాయారు,ఏన్నికల సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయిరామ్ మనోహర్ అపార్ట్మెంట్‌లో ఇంటింటికి బొట్టు కార్యక్రమం

## దీపక్ రెడ్డి గెలుపు కోసం జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సతీమణి లంకల హరిత రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; దీపక్ రెడ్డి గెలువు జూబ్లీహిల్స్ కే మలువు అని, జూబ్లీహిల్స్ లో బీజేపీ ని గెలిపించాలని లంకల హరిత రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయింత్రం యూసుఫ్ గూడా డివిజన్ శ్రీకృాఎష్ణ నగర్ శ్రీ సాయిరామ్ మనోహర్ అపార్ట్మెంట్ లో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి సతీమణి లంకల హరిత రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి బొట్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో లో హరిత రెడ్డి కి మద్దతుగా చాలామంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శక్తి కేంద్రం ఇంచార్జిలు చెన్ను స్వప్న, కృాఎష్ణ వేణి, కుమారి, కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు.

# ఇంటింటా విస్తృత ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వం చేసిన అభివృాఎద్ధే నినాదంగా.. సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామరక్షగా.. టీఆర్ఎస్ అభ్యర్థులు ఇంటింటా విస్తృాఎత ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలు సైతం గులాబీ అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇస్తున్నారు.